
ANGRAU

ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

# వ్యవసాయం

వ్యవసాయ సచిత్ర మాస పత్రిక

సంపుటి - 14 | సంచిక - 06 | జూన్ 2022 | పేజీలు - 44 | వెల రూ. 20/-



విశ్వవిద్యాలయంలో లభించు విత్తనాలు



కందిలో వెర్రితెగులు యాజమాన్యం



ఉల్లి నారుమళ్ల యాజమాన్యం



మంచినీటి చేపల పట్టుబడి మరియు రవాణ



పిల్లలలో ప్రవర్తన సమస్యలు



ఆగాకర సాగులో మెళకువలు

# ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయములో జరిగిన


# వివిధ కార్యక్రమాల దృశ్యమాలిక



ఆంగ్రూ మరియు
విఐటి-ఎపి యూనివర్శిటి,
అమరావతి మధ్య
అవగాహన ఒప్పంద
కార్యక్రమం
@ పరిపాలనా భవనం, లాం.



ఆంగ్రూ మరియు
టేన్నెస్సీ రాష్ట్ర వ్యవసాయ
విశ్వవిద్యాలయం,
అమెరికా మధ్య
పరస్పర సహకారంకు గల
అవకాశాలపై సమావేశం
@ పరిపాలనా భవనం, లాం.




రాష్ట్ర స్థాయి మొక్కల ప్రజనన శాస్త్రం పరిశోధనా కార్యక్రమాల సమీక్షా సమావేశం @ ఆర్.ఎ.ఆర్.ఎస్., లాం.

# వ్యవసాయం

శ్రీ శుభకృత్ నామ సం॥
జ్యేష్ఠ మాస శు.విదియ మొ॥
ఆషాఢ మాస శు.పాడ్యమి వరకు

## సంపాదక వర్గం

ప్రధాన సంపాదకులు
**డా॥ ఎ. లలిత**
ప్రధాన వ్యవసాయ సమాచార అధికారి (ఎఫ్.ఎ.సి.)

సంపాదకులు
**డా॥ యం. వెంకటరామయ్య**
శాస్త్రవేత్త (విస్తరణ)

వ్యవసాయం మాస పత్రిక
సంవత్సర చందా రూ. 200/- లేదా
జీవితకాల (10 సంవత్సరములు) చందా
రూ. 1000/- నగదు రూపంలో లేదా డి.డి.
రూపంలో చెల్లించవచ్చు.
మని ఆర్డర్ లేదా డి.డి అయితే PRINCIPAL AGRICULTURAL INFORMATION OFFICER, GUNTUR, ANDHRA PRADESH పేరిట తీసి గుంటూరులో చెల్లేవిధంగా పంపించాలి.

చిరునామా :
ప్రధాన వ్యవసాయ సమాచార అధికారి
వ్యవసాయ సమాచార మరియు ప్రసార కేంద్రం
ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము
అడ్వాన్స్‌డ్ పోస్టు గ్రాడ్యుయేషన్ సెంటర్ ఆవరణ,
లాం, గుంటూరు - 522 034, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 91005 00223
ఈ-మెయిల్ : paio@angrau.ac.in

## విషయ సూచిక

1. ఉపకులపతి సందేశం .................................. 5
2. విస్తరణ సంచాలకుల సందేశం .......................... 6
3. వివిధ పంటలలో ఈ మాసంలో చేయవలసిన వ్యవసాయ పనులు .................................. 7
4. సాంకేతిక వ్యాసాలు
- అపరాల కోత సమయంలో మరియు కోతానంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు.............................. 15
- కందిలో వెర్రి తెగులు సమగ్ర యాజమాన్యం ........ 17
- విశ్వవిద్యాలయంలో లభించు విత్తనాలు ............... 19
- గోగు పంటలో సమగ్ర యాజమాన్యం ................ 26
- ఉల్లి నారుమళ్ళ యాజమాన్యంలో పాటించాల్సిన మెళకువలు .......................................... 29
- "ఆగాకర" సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు . 31
- వివిధ పంటలలో పొటాష్ ప్రాముఖ్యత - పొటాష్ వాడకంలో మెళకువలు.............................. 34
- మంచినీటి చేపలు పట్టుబడి మరియు రవాణా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు............... 35
- పిల్లలలో ప్రవర్తన సమస్యలు ......................... 37
5. విశ్వవిద్యాలయ వార్తలు.............................. 39
6. రైతుల సమస్యలు - శాస్త్రవేత్తల సలహాలు ........... 40
7. కర్షక విజయాలు
- ప్రత్తిలో గులాబీ రంగు పురుగును నివారించి అధిక దిగుబడులు, ఆదాయం సాధించిన శ్రీ. బసవరాజు యొక్క విజయగాథ .................................. 41

పాఠక మహాశయులు మాసపత్రిక అభ్యున్నతికి తోడ్పడుటకుగాను
తమ అమూల్యమైన సలహాలను, సూచనలను అందచేయవలసిందిగా కోరుచున్నాము.

# జూన్ మాసం క్యాలెండర్ - 2022

| SUN<br>ఆది | MON<br>సోమ | TUE<br>మంగళ | WED<br>బుధ | THU<br>గురు | FRI<br>శుక్ర | SAT<br>శని |
|---|---|---|---|---|---|---|
| | | | **1**<br>శు.విదియ రా. 7-10<br>మృగశిర ఉ. 11-10<br>రా.వ. 8-29 ల 10-16 | **2**<br>తదియ రా. 9-11<br>ఆర్ద్ర ప. 1-48<br>తె.వ. 3-04 ల 4-51 | **3**<br>చవితి రా. 11-06<br>పునర్వసు సా. 4-21<br>రా.వ. 1-08 ల 2-54 | **4**<br>పంచమి రా. 12-46<br>పుష్యమి సా. 6-43<br>వర్జ్యము లేదు |
| **5**<br>షష్ఠి రా. 2-05<br>ఆశ్రేష రా. 8-45<br>ఉ.వ. 8-36 ల 10-20 | **6**<br>సప్తమి రా. 2-57<br>మఘ రా. 10-22<br>ఉ.వ. 9-33 ల 11-15 | **7**<br>అష్టమి తె. 3-18<br>పుబ్బ రా. 11-29<br>ఉ.వ. 6-44 ల 8-25 | **8**<br>నవమి తె. 3-09<br>ఉత్తర రా. 12-08<br>ఉ.వ. 6-53 ల 8-31 | **9**<br>దశమి రా. 2-30<br>హస్త రా. 12-16<br>ఉ.వ. 8-34 ల 10-11 | **10**<br>ఏకాదశి రా. 1-25<br>చిత్ర రా. 11-58<br>ఉ.వ. 8-10 ల 9-45,<br>తె.వ. 5-24 ల | **11**<br>ద్వాదశి రా. 11-56<br>స్వాతి రా. 11-15<br>ఉ.శే.వ. 6-57 వ.,<br>తె.వ. 4-38 ల |
| **12**<br>త్రయోదశి రా. 10-07<br>విశాఖ రా. 10-14<br>ఉ.శే.వ. 6-10 వ,<br>రా.వ. 2-01 ల 3-32 | **13**<br>చతుర్దశి రా. 8-02<br>అనూరాధ రా. 8-56<br>రా.వ. 2-11 ల 3-41 | ○ **14**<br>పూర్ణిమ సా. 5-44<br>జ్యేష్ఠ రా. 7-26<br>రా.వ. 2-53 ల 4-23 | **15**<br>బ.పాడ్యమి ప. 3-19<br>మూల సా. 5-49<br>సా.వ. 4-20 ల 5-49,<br>రా.వ. 2-45 ల 4-14 | **16**<br>విదియ ప. 12-50<br>పూర్వాషాఢ సా. 4-09<br>రా.వ. 11-35 ల 1-04 | **17**<br>తదియ ఉ. 10-19<br>ఉత్తరాషాఢ ప. 2-48<br>రా.వ. 6-13 ల 7-43 | **18**<br>చవితి ఉ. 8-00<br>శ్రవణం ప. 1-00<br>సా.వ. 4-48 ల 6-19 |
| **19**<br>పంచమి ఉ. 5-54,<br>షష్ఠి తె. 4-09<br>ధనిష్ఠ ఉ. 11-47<br>సా.వ. 6-41 ల 8-13 | **20**<br>సప్తమి రా. 2-39<br>శతభిషం ఉ. 10-48<br>సా.వ. 5-02 ల 6-35 | **21**<br>అష్టమి రా. 1-33<br>పూర్వాభాద్ర ఉ. 10-10<br>సా.వ. 7-41 ల 9-16 | **22**<br>నవమి రా. 12-53<br>ఉత్తరాభాద్ర ఉ. 9-57<br>రా.వ. 10-05 ల 11-42 | **23**<br>దశమి రా. 12-43<br>రేవతి ఉ. 10-13<br>వర్జ్యము లేదు | **24**<br>ఏకాదశి రా. 1-03<br>అశ్విని ఉ. 10-59<br>ఉ.వ. 6-51 ల 8-30,<br>రా.వ. 9-05 ల 10-46 | **25**<br>ద్వాదశి రా. 1-54<br>భరణి ప. 12-15<br>రా.వ. 1-07 ల 2-50 |
| **26**<br>త్రయోదశి తె. 3-10<br>కృత్తిక ప. 1-59<br>వర్జ్యము లేదు | **27**<br>చతుర్దశి తె. 4-44<br>రోహిణి సా. 4-02<br>ఉ.వ. 7-21 ల 9-05,<br>రా.వ. 10-13 ల 11-59 | • **28**<br>అమావాస్య పూర్తి<br>మృగశిర సా. 6-32<br>తె.వ. 3-51 ల 5-37 | **29**<br>అమావాస్య ఉ. 6-43<br>ఆర్ద్ర రా. 9-08<br>వర్జ్యము లేదు | **30**<br>శు.పాడ్యమి ఉ. 8-44<br>పునర్వసు రా. 11-43<br>ఉ.వ. 10-25 ల 12-12 | | |

## రోహిణి-మృగశిర కార్తెలు (25.05.22 నుండి 21.06.22)

| | | |
|---|---|---|
| వరి | : | సార్వా వరి నారు పోయుట, మెట్ట వరి సాగు విత్తుట, వరి వేయబోయే పొలాల్లో పశువుల ఎరువులు వేయుట, ప్రధాన పొలం తయారీ పనులు |
| జొన్న | : | వేసవి జొన్న పంట కోత |
| మొక్కజొన్న | : | దమ్ములు చేయుట, ఎరువులు వేసి దుక్కులు దున్నుట, ఖరీఫ్ పంటలను విత్తుట |
| కాయధాన్యాలు | : | తక్కువ పంట కాలపు పెసర, మినుము, కంది విత్తుట. అంతర కృషి చేయుట. |
| గోగు | : | రసాయనిక ఎరువులు వేయుట |
| సజ్జ | : | ఎరువులు వేసి దుక్కులు దున్నుట, విత్తనం వేయుట |
| ఆముదం | : | ఎరువులు వేసి దుక్కులు దున్నుట |
| ప్రత్తి | : | ఎరువులు వేసి దుక్కులు దున్నుట, విత్తనం వేయుట |
| వేరుశనగ | : | రసాయనిక ఎరువులు వేసి విత్తుట |
| చెఱకు | : | నీటి యాజమాన్యం, అంతరకృషి |
| రాగి | : | నారు మడి |

## ఆరుద్ర కార్తె (22.06.22 నుండి 03.07.22)

| | | |
|---|---|---|
| వరి | : | నారు మళ్ళలో అంతరకృషి, సస్యరక్షణ, మెట్ట వరి సాగులో అంతర కృషి, ఎరువులు వేయుట |
| జొన్న | : | దుక్కులు దున్నుట, రసాయనిక ఎరువులు వేయుట విత్తనం వేయుట |
| మొక్కజొన్న | : | సస్యరక్షణ - విత్తనం వేయుట |
| ప్రత్తి | : | అంతరకృషి, మొక్కలను పలుచన చేయుట |
| గోగు | : | అంతర కృషి, మొక్కలను పలుచన చేయుట |
| పప్పుధాన్యాలు | : | వర్షాలు ఆలస్యం అయినచో కంది విత్తుటకు భూమిని తయారుచేయుట - విత్తుట |
| చెఱకు | : | కాలువలు త్రవ్వి మట్టిని ఎగద్రోయుట |
| రాగి | : | విత్తడం |

# ఖరీఫ్‌లో అధిక దిగుబడులకు ముందస్తు ప్రణాళికలు కీలకం



డా॥ ఏ. విష్ణువర్ధన రెడ్డి
ఉపకులపతి
ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగానికి ఖరీఫ్ కాలము చాలా ప్రధానమైన పంట కాలము. మన రైతులు ఈ ఖరీఫ్ కాలంలో వరి, మొక్కజొన్న, జొన్న, కంది, ప్రత్తి, మిరప వంటి ప్రధాన పంటలను పండించడానికి సన్నద్ధులౌతున్నారు. ఈ సమయంలో పంట సాగుకు అనువైన వర్షపాతం సూచనల ప్రకారం రైతన్నలు ముందస్తూ పంటల ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి. స్థానిక వనరుల లభ్యత, శీతోష్ణస్థితులు, భూభౌతిక లక్షణాలు, వర్షపాతం, అనుకూల మరియు ప్రతికూల అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రాంతాల వారీగా నిర్దిష్టమైన అంచనాలతో ముందుకు సాగవలసి ఉంది. మన వ్యవసాయానికి ఏవి అవసరం, ఏవి అనవసరం అనే శాస్త్రీయ దృష్టితో సరికొత్తగా ఆలోచించి ముందుకు అడుగులు వేయాల్సి ఉంది. ముఖ్యంగా రానున్న ఖరీఫ్ కాలంలో తక్కువ సాగు నీటితో అధిక దిగుబడినిచ్చే పంటలను ఎన్నుకొని అధిక లాభాలను ఆర్జించగలరు.

ముఖ్యంగా వ్యవసాయం అధిక ప్రాధాన్యతగా ఉన్న మన రాష్ట్రంలో వ్యవసాయ విస్తీర్ణాన్ని, ఉత్పాదకతను పెంచడమే కాక, రైతు నికరదాయం పెంచే దిశగా మన రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పంటలకు ఋణాలు అందించడమే కాక పంటలకు బీమా వర్తింప చేస్తుంది. డా॥ వై.యస్.ఆర్. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు మరియు వ్యవసాయ యంత్ర పరికరాలను రాయితీపై సరఫరా చేస్తూనే, మార్కెట్‌లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మరియు క్రిమి సంహారక మందులు అందేవిధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటుంది. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విడుదల చేసిన వివిధ పంట రకాలు రైతులకు ఉపయుక్తంగా ఉంటాయి. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కూడా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమన్వయంతో సమగ్ర వ్యవసాయాభివృద్ధికి బాటలు వేస్తూంది.

గ్రామాలలో జరిగే డా॥ వై.యస్.ఆర్. రైతు భరోసా అవగాహన కార్యక్రమాలలో రైతులు విరివిగా పాల్గొని ఖరీఫ్ పంటల సాగుకు సంబంధించి తాము ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలకు పరిష్కారాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల ద్వారా పొందవచ్చును. ఈ విధంగా సవ్యమైన ముందస్తు ప్రణాళికలను రూపొందించుకొని, సరైన సమయంలో తగిన ఉత్పత్తి కారకాలను (ఇన్‌పుట్స్) ఏర్పాటు చేసుకొని ఏ ఆటంకం లేకుండా అధిక దిగుబడులు మరియు ఆదాయాలను రైతు సోదరులు పొందాలని ఆశిస్తున్నాను.

(ఏ. విష్ణువర్ధన రెడ్డి)



# ఖరీఫ్ కాలానికి రైతులు సన్నద్ధత కావాలి

**డా॥ పి. రాంబాబు**
విస్తరణ సంచాలకులు
ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

ఆంధ్రప్రదేశ్‌లోని 67.19 లక్షల హెక్టార్ల సాగు భూమిలో 58.20 శాతం సాగు విస్తీర్ణం వర్షాధారంగా సాగవుతుంది. వర్షాధారంగా సాగయ్యే విస్తీర్ణంలో ఎక్కువ శాతం నేలలు తేమను ఎక్కువ కాలం నిలుపుకోలేని తేలికపాటి లోతు తక్కువ నేలలే. వీటిలో తేమ పరిరక్షణ గుణాన్ని పెంపొందించుట కొరకు వేసవిలో లోతు దుక్కులు, వాలుకు అడ్డంగా సేద్యం, కాంటూరు సేద్యం వంటి పద్ధతులను పాటించడంతో పాటు భూమిలోని సేంద్రీయ పదార్థాలను పెంపొందించాలి. పెరుగుతున్న ఎరువుల ధరల దృష్ట్యా సమతుల పోషకాల యాజమాన్యంలో భాగంగా రైతులు భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్య ప్రణాళికలు తయారు చేసుకోవాలి. పచ్చి రొట్ట ఎరువుల కొరకు జనుము, జీలుగ వంటి పంటలను సాగు చేసి పొలాల్లో కలియదున్నాలి. దీనితో పాటు పశువుల ఎరువు, కోళ్ళ ఎరువు, కంపోస్టు, చెరువు మట్టిని పొలంలో వెదజల్లాలి. వర్షాధార ప్రాంతాలలో పడిన వర్షం అంతా సత్వర వినియోగం జరగదు. అందువలన పడిన అధిక వర్షాన్ని పంట పొలంలో పల్లపు ప్రాంతంలో సేకరించి నిల్వ చేయుటకు వీలుగా పొలాల్లో నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలి. వీటి ద్వారా నిల్వ చేయబడిన నీటిని పంట సున్నిత దశలలో వినియోగించాలి.

అంతేకాకుండా విత్తనశుద్ధి తప్పక ఆచరించడం, పంట పొలంలో మొక్కల సాంద్రత ఆయా పంటలను బట్టి సరిపడా ఉండేలా చూసుకోవడం, పంట మార్పిడి చేసుకోవడం, అంతర పంటలు, ఎర పంటలు వేసుకోవడం మరియు ఇతర ప్రత్యామ్నాయ చీడపీడల నివారణ పద్ధతులు వినియోగించడం, సాటి రైతుల విజయగాథల నుండి నేర్చుకోవడం, ఇలా ఆచరించదగ్గ శాస్త్రీయ ప్రత్యామ్నాయాలను పంటల సాగులో రైతులు పాటించాలి.

ఖరీఫ్ పంట కాలంలో వివిధ పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడులు సాధించగల పంట రకాలను / సంకరాలను ఎంపిక చేసుకోవాలి మరియు ఈ పంటల సాగుకు అవసరమైన విత్తనాలను, ఎరువులను గుర్తింపు పొందిన సంస్థల నుండి సేకరించుకొని సాగుకు సమాయత్తం కావాలి. విశ్వవిద్యాలయంలోని ఏరువాక మరియు కృషి విజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు ఈ ఖరీఫ్ కాలంలో సాగు చేసుకోవలసిన పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. కాబట్టి రైతు సోదరులందరూ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు అందించే సలహాలు సూచనలను పాటించి, ప్రణాళికాబద్ధంగా ఖరీఫ్‌లో సాగుకు సన్నద్ధమై, వివిధ పంటల సాగు ద్వారా అధిక లాభాలను పొందాలని ఆశిస్తున్నాను.

పి.రాంబాబు
(పి. రాంబాబు)




ఆంధ్రప్రదేశ్ లో రానున్న సార్వాలో సుమారు 15 నుండి 16 లక్షల హెక్టార్లలో వరి సాగుకు అవకాశం వున్నది. సాధారణంగా సార్వాలో జూన్ 15 నుంచి జూన్ 30 వరకు నారుమడులు వేసుకోవాలి. సార్వాలో సాగు చేసే రకాలు కాండం ధృఢంగా వుండి, చేనుపై పడిపోకుండా, దోమను మరియు ఎండాకు తెగుళ్ళను తట్టుకోగలిగినవై వుండాలి. అంతేగాక మంచి గింజ నాణ్యత కలిగి అధిక దిగుబడులనిచ్చే రకాలు అయి వుండాలి. పచ్చి బియ్యనికి అనువుగా వుండి నాణ్యత గల బియ్యం ఆవశ్యకత వున్న నేపధ్యంలో, అలాంటి రకాల సాగు రైతుకు ఎంతైనా ఉపయుక్తంగా వుంటుంది. సాధారణ పరిస్థితులలో వివిధ వాతావరణ మండలాలకు అనువయిన వంగడములు మరియు వాటి లక్షణములు క్రింద వివరించబడ్డాయి. ముంపు ఎక్కువగా వచ్చే ప్రాంతాలు మరియు చౌడు ఎక్కువగా వున్న ప్రాంతాలలో ఆయా పరిస్థితులను తట్టుకునే రకాలను వేసుకోవాలి.

**కృష్ణా మండలం :** ఇంద్ర, స్వర్ణ, అమర, అక్షయ, కృష్ణవేణి, బాపట్ల సన్నాలు, సాంబ మషూరి, బావపురి సన్నాలు, వరం, బాపట్ల మషూరి, క్షీర, మారుటేరు సాంబ (యం.టి.యు. 1224), మారుటేరు మషూరి (యం.టి.యు. 1262), యం.టి.యు. 1212, యం.టి.యు. 1280, యం.టి.యు. 1281, తేజ, నెల్లూరు సిరి; ప్రకాశం జిల్లాలకు ఎన్.ఎల్.ఆర్. 9674, పార్థివ, స్వర్ణముఖి, అక్షయ, బావపురి సన్నాలు, నెల్లూరు సోన, బాపట్ల మషూరి; ముంపు ప్రాంతాలలో బాపట్ల సన్నాలు, అమర, ఇంద్ర, భీమ, క్షీర మరియు చౌడు ప్రాంతాలలో ఇంద్ర, నెల్లూరు సోన, పాండురంగ రకాలను సాగు చేసుకొనవచ్చు.

**గోదావరి మండలం :** స్వర్ణ, ఇంద్ర, పుష్యమి, అమర, భీమ, అక్షయ, సాంబ మషూరి, మారుటేరు మషూరి (యం.టి.యు. 1262), యం.టి.యు.1212, యం.టి.యు. 1280, యం.టి.యు. 1281, క్షీర, తేజ, నెల్లూరు సిరి, శ్రావణి, నంద్యాల సోన; ముంపు ప్రాంతాలలో బాడవ మషూరి, అమర, ఇంద్ర, భీమ, క్షీర మరియు చౌడు ప్రాంతాలలో ఇంద్ర, నెల్లూరు సోన, పాండురంగ రకాలను సాగు చేసుకొనవచ్చు.

**ఉత్తరకోస్తా మండలం :** శ్రీకాకుళం సన్నాలు, స్వర్ణ, వసుంధర, సోనా మషూరి, శ్రీకూర్మ, వంశధార, పుష్యమి, వరం, మారుటేరు సాంబ (యం.టి.యు. 1224), మారుటేరు మషూరి, సుజాత, శ్రావణి, బాపట్ల మషూరి, యం.టి.యు. 1212, యం.టి.యు. 1280, యం.టి.యు. 1281, సస్య, భవతి, తేజ, నెల్లూరు సిరి, నంద్యాల సోన మరియు ముంపు ప్రాంతాలలో శ్రీకాకుళం సన్నాలు, బాడవ మషూరి, భీమ, అమర, క్షీర మరియు చౌడు ప్రాంతాలలో ఇంద్ర, నెల్లూరు సోన, పాండురంగ రకాలను సాగు చేసుకొనవచ్చు

**దక్షిణ మండలం :** పార్థివ, నెల్లూరు సోన, ఎన్.ఎల్.ఆర్. 9674, ఎన్.ఎల్.ఆర్ 4001 (నెల్లూరు సిరి), మారుటేరు సాంబ (యం.టి.యు. 1224), బాపట్ల మషూరి, యం.టి.యు. 1212, యం.టి.యు. 1280, యం.టి.యు. 1281, సస్య, భవతి, తేజ, నంద్యాల సోన; చౌడు ప్రాంతాలలో స్వర్ణముఖి, సోమశిల, నెల్లూరు మషూరి, నెల్లూరు సోన, పాండురంగ రకాలను సాగు చేసుకొనవచ్చు.

**అత్యల్ప వర్షప్రాంత మండలం :** సాంబ మషూరి, నంద్యాల సన్నాలు, నెల్లూరు సోన, నెల్లూరు మషూరి, నంద్యాల సోన (ఎన్.డి.ఎల్.ఆర్.7), మారుటేరు సాంబ (యం.టి.యు. 1224), యం.టి.యు. 1212, యం.టి.యు. 1280, యం.టి.యు. 1281 రకాలను సాగు చేసుకొనవచ్చు.

**ఉన్నత శ్రేణి గిరిజన మండలం :** వసుంధర, శ్రీధృతి, నెల్లూరు మషూరి, కాటన్ దొర సన్నాలు, తరంగిణి, మారుటేరు సాంబ (యం.టి.యు. 1224); ముంపు ప్రాంతాలలో స్వర్ణ, భీమ, క్షీర రకాలను సాగు చేసుకొనవచ్చు.

**విత్తన శుద్ధి :** విత్తనం ద్వారా వచ్చే తెగుళ్ళను నివారించడానికి ఒక కిలో విత్తనానికి 1 గ్రా. కార్బండెజిమ్ పట్టించి లీటరు నీటిలో 24 గంటల నానపెట్టి 24 గంటలు మండె కట్టిన తర్వాత నారుమడిలో వేసుకోవాలి.

**విత్తన మోతాదు :** నాటు పద్ధతికి ఎకరానికి 20-25 కిలోలు, వెదజల్లుటకు మెట్ట భూములలో 24-30 కిలోలు, గొర్రుతో వర్షాధారంగా విత్తడానికి 25-30 కిలోలు, శ్రీ సాగుకు 2 కిలోలు, యాంత్రిక సాగుకు 12-15 కిలోలు.

**ఆరోగ్యవంతమైన నారు పెంచడానికి సూచనలు :**

- అధిక దిగుబడినిచ్చు రకాన్ని ఎంపిక చేసుకొని నాణ్యమైన విత్తనాన్ని ప్రభుత్వ లేదా ప్రైవేటు రంగ సంస్థలు లేదా రైతు వారిగా సేకరించుకోవాలి. విత్తనం సంచి లేబుల్ మీద కనీసం 80% మొలక శాతం వుందో లేదో గమనించుకోవాలి.

- నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో 3 దఫాలుగా దమ్ము చేసి, చదును చేసి నీరు బయటకు పోవుటకు వీలుగా కాలువలు చేసుకోవాలి.
- ఐదు సెంట్ల నారుమడికి దమ్ములో 6 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, నారుమడి చల్లిన వారం నుండి పది రోజులకు 2 కిలోల యూరియా మరియు మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను వేసుకోవాలి.
- నారుమడిలో కలుపు నివారణకు విత్తిన 7-8 రోజుల లోపు ప్రిటిలాక్లోర్ 50% ద్రావకం లీటరు నీటికి 2 మి.లీ. లేదా పైరాజోసల్ఫ్యూరాన్ ఇథైల్ లీటరు నీటికి 0.4 గ్రా. చొప్పున పిచికారి చేసుకోవాలి. నారు ఎదిగే దశలో ఇంకా కలుపు ఉన్నట్లయితే 15 వ రోజున సైహలోఫాప్ బ్యుటైల్ 10% ద్రావకం 2 మి.లీ. లేదా బిస్పైరిబాక్ సోడియం 10% ద్రావకం 0.4 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి.

**ఆలస్యంగా నారు పోసే రైతులకు సూచనలు :**

- జూన్ నెలలో నారుమడి పోయకుండా ఉన్న ప్రాంతాలలో (నాగార్జున సాగర్ ఆయకట్టు మరియు ఉత్తర కోస్తా జిల్లాలు) వేసవి దుక్కులు చేసుకోవాలి.
- ఖాళీగా వున్న భూములలో పచ్చిరొట్ట ఎరువులైన జీలుగను చల్లుకోవడం వలన భూసారం పెరుగుతుంది.
- సార్వాలో వరి సాగుకి ముందుగా స్వల్పకాలిక అపరాల సాగు నాగార్జున సాగర్ ఆయకట్టు ప్రాంతాలలో లాభదాయకం.

**ఎడగారులో వరి సాగుకు మెళకువలు :**

- నెల్లూరు, కడప మరియు చిత్తూరు జిల్లాలలో ఎడగారులో వరిసాగు చేయు రైతులు ఈ క్రింది మెళకువలు పాటించాలి.
- కాలిబాటలు ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. విధిగా వుండేటట్లు చూసుకోవాలి.
- ప్రధాన పొలమును 3-4 సార్లు దమ్ము చేసి బాగా చదును చేసి నాటుకోవాలి. మిషన్‌తో నాట్లు వేసేటప్పుడు 16-18 రోజుల వయసున్న నారును నాటుకోవాలి.
- ఎకరానికి సిఫారసు చేసిన ఎరువులు 32:24:16 నత్రజని, భాస్వరం, పొటాష్‌ను ఇచ్చు ఎరువులతో పాటు 10 టన్నుల పశువుల ఎరువు వేసుకోవడం వలన వరిలో అధిక దిగుబడులు సాధించవచ్చు.
- మొదటి దఫా సిఫారసు చేసిన భాస్వరం ఎరువును విధిగా నాట్లుకు ముందుగా వేసుకోవడం వలన త్వరగా మూన తిరిగి ఎక్కువ దుబ్బు చేస్తుంది.
- సిఫారసు చేసిన నత్రజని మూడు సమ భాగాలుగా మొదటిసారి నాటడానికి ముందు, రెండవసారి పిలక దశలో, మూడవసారి అంకురం ఏర్పడే దశలో వేసుకోవాలి. పొటాష్ ఎరువును సగం మొదటి దఫాలో మరియు మిగతా సగం అంకురం ఏర్పడే దశలో వేసుకోవాలి.
- ప్రధాన పొలంలో కలుపు నివారణకు నాట్లు వేసిన 3-5 రోజుల లోపు పల్చగా నీరు పెట్టి 25 కిలోల పొడి ఇసుకలో ఎకరానికి 1.5 లీటర్లు బుటాక్లోర్ లేదా 500 మి.లీ. ప్రిటిలాక్లోర్ లేదా ఆక్సాడయర్జిల్ 35-50 గ్రా. లేదా బెన్ సల్ఫ్యూరాన్ మిథైల్ + ప్రిటిలాక్లోర్ గుళికలు 4 కిలోలు చొప్పున సమానంగా పడేలా చల్లాలి. కలుపు మందు వేసినపుడు పలచగా నీరు వుండేటట్లు నీరు నిలబెట్టాలి.
- ఊడ్చిన 15-20 రోజులకు గడ్డిజాతి కలుపు మొక్కలు ఎక్కువ వున్నట్లయితే సైహలోఫాప్ బ్యుటైల్ 10% ద్రావకం 2 మి.లీ. లేదా బిస్పైరిబాక్ సోడియం 10% ద్రావకం 0.4 మి.లీ. లీటరు నీటికి చొప్పున ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలి. వెడల్పాటి ఆకులున్న కలుపు మొక్కలున్నట్లయితే నాటిన 20-25 రోజులలోపు ఎకరానికి 400 గ్రా. 2,4 డి. సోడియం సాల్ట్ 80% పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**డా॥ టి. శ్రీనివాస్,** ప్రధాన శాస్త్రవేత్త (వరి)
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,
మారుటేరు - 534 122. చరవాణి : 93968 48380




వేసవి జల్లులకు పచ్చిరొట్ట పైర్లను విత్తుకుని పొలంలో కలియదున్నుకుంటే తర్వాత వేసుకునే ప్రత్తి పైరుకు ఉపయోగ పడుతుంది లేదా అవకాశాన్ని బట్టి పశువుల ఎరువును లేదా గొర్రెలను మంద కట్టుకోవటం లాంటివి చేయాలి.

- నైఋతి ఋతుపవనాలు వచ్చిన తర్వాత 7-10 రోజుల వ్యవధిలో 75 మి.మీ. - 100 మి.మీ.ల వర్షం పడిన

తర్వాత పొలంలో విత్తనం వేసుకోవాలి. వీలయినంత వరకు ఒక ప్రాంతములోని రైతులందరూ ఒకేసారి విత్తుకుంటే, ముఖ్యంగా గులాబిరంగు పురుగు సస్యరక్షణ సులభమవుతుంది.

- బిటి ప్రత్తికి ఎకరాకు 48-60 కిలోల నత్రజని (3 బస్తాల యూరియా), 24 కిలోల భాస్వరం (3 బస్తాల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్) మరియు 24 కిలోల పొటాష్ (40 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) పోషకాలను అందించాలి. ఆఖరు దుక్కిలో భాస్వరం ఎరువును వేయనట్లైతే, విత్తిన 25-30 రోజుల లోపు సిఫారసు చేసిన మొత్తం భాస్వరం ఎరువును వేసుకోవాలి.
- ప్రత్తి విత్తిన 20-30 రోజులకు మొదటి దఫా సిఫారసు చేసిన నత్రజని మరియు పొటాష్ (50 కిలోల యూరియా + 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) ఎరువులను నేలలో సరిపడినంత తేమ వున్నప్పుడు పై పాటుగా వేసుకుని అరకలతో అంతర కృషి చేసుకోవాలి.
- ప్రత్తి విత్తిన వెంటనే లేదా విత్తిన 48 గంటల లోపల పెండిమిథాలిన్ 1.5-2.0 లీ./ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి నేలంతా తడిచేటట్లు పిచికారి చేయటం వలన విత్తిన 20 రోజుల వరకు కలుపును సమర్థవంతంగా నివారించవచ్చు.
- విత్తిన 20-30 రోజులప్పుడు గొర్రు మరియు గుంటకలతో అంతర కృషి ద్వారా కలుపు నివారణ చేయాలి.
- తొలి దశలో ఆశించే రసం పీల్చు పురుగులను అదుపు చేయటానికి కాండం మీద మందు పూత పద్ధతిని పాటించాలి. విత్తిన 30, 45 రోజులలో మోనోక్రోటోఫాస్ 1:4 నిష్పత్తిలో వాడాలి (1 పాళ్ళ మందు, 4 పాళ్ళ నీళ్ళు) మరియు 60 రోజుల వయస్సులో ఇమిడాక్లోప్రిడ్ 1:20 నిష్పత్తిలో వాడాలి. కాండం పూత పద్ధతి ద్వారా పచ్చదోమ, పేనుబంక పిండినల్లి పురుగులను ఎటువంటి పురుగుమందుల పిచికారి లేకుండా 70 రోజుల వరకు అదుపు చేసుకోవచ్చును. పురుగు మందులను పిచికారి చేయకపోవటం వలన తొలిదశలో మిత్ర పురుగుల సంతతి పెరిగి చీడపీడలను అదుపు చేయడంలో సహకరిస్తాయి.
- సాధారణంగా వరి మాగాణుల్లో మరియు వేసవిలో నీటి పారుదల సౌలభ్యమున్న ప్రాంతాల్లోనే ప్రత్తి పండించడం జరుగుతుంది. నెల్లూరు, ప్రకాశం, కడప మరియు గుంటూరు జిల్లాల్లోని నీటి సదుపాయం గల కొన్ని ప్రాంతాల్లో అనగా వరి మాగాణుల్లో మరియు వేసవిలో విత్తిన ప్రత్తి వివిధ దశలలో వున్నది. ఎదుగుతున్న ప్రత్తి పంటలో అంతర కృషి అయిపోయిన వెంటనే ప్రత్తి సాళ్ళ మధ్య బోదెలను తోలుకుని నీటి పారుదల కల్పించి పంటను అధిక తేమ బారిన పడకుండా కాపాడుకోవచ్చు. నీటిని కట్టేటప్పుడు బోదె మార్చి బోదెకు నీటిని వదిలితే నీటిని ఆదా చేయడమే కాకుండా పంటను అధిక తేమ బారిన పడకుండా కాపాడుకోవచ్చు.
- అవసరాన్ని బట్టి రసం పీల్చు పురుగుల నివారణకు లీటరు నీటికి మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఫిప్రోనిల్ 2.0 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 200 యస్.ఎల్. 0.4 మి.లీ. లేదా ఎసిటామాప్రిడ్ 0.2 గ్రా. లేదా థయోమిథాక్సామ్ 0.2 గ్రా. కలిపి పిచికారి చేయాలి. విత్తిన 60 రోజుల వరకు నియోనికోటినైడ్ మందులైనటువంటి ఇమిడాక్లోప్రిడ్, ఎసిటామాప్రిడ్ మరియు థయోమిథాక్సామ్ మందులను పిచికారి చేయరాదు.

**డా॥ యం. సుధారాణి,** ప్రధాన శాస్త్రవేత్త (ప్రత్తి)
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,
లాం, గుంటూరు - 522 034.
చరవాణి : 99896 25207




**మినుము మరియు పెసర :**

**అనువైన రకాలు :**

**మినుము :** జి.బి.జి.1, టి.బి.జి. 104, ఎల్.బి.జి. 787, ఎల్.బి.జి. 752, పి.యు. 31.

**పెసర :** ఎల్.జి.జి. 460, ఐ.పి.యం. 2-14, టి.యం. 96-2, డబ్ల్యు.జి.జి. 42.

**నేల తయారీ :** మురుగు నీరు పోవు వసతి గల, తేమను నిలుపుకోగల భూములు అనువైనవి. చవిటి భూములు పనికిరావు.

వేసవి దుక్కి చేసి తొలకరి వర్షాలు పడగానే గొర్రుతో నేలను మెత్తగా తయారు చేసుకోవాలి. ఆఖరు దుక్కిలో 20 కిలోల నత్రజని, 50 కిలోల భాస్వరం ఎరువులను హెక్టారుకు వేసి కలియ దున్నాలి.

**విత్తన శుద్ధి :** ఒక కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ లేదా మాంకోజెబ్ మందుతో విత్తనశుద్ధి చేసి తరువాత 5 గ్రా. థయోమిథాక్సామ్ లేదా 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందుతో విత్తన శుద్ధి చేసి విత్తితే తొలిదశలో ఆశించే రసం పీల్చే పురుగులు మరియు తెగుళ్ళ బారి నుండి కాపాడుకోవచ్చు. చివరగా విత్తే ముందు 200 గ్రా. రైజోబియం కల్చరును 10 కిలోల విత్తనానికి పట్టించి విత్తుకోవాలి.

**విత్తు సమయము :** జూన్ 1 నుండి జులై 15 వరకు

**విత్తన మోతాదు : పెసర :** 15-16 కిలోలు/హెక్టారు

**మినుము :** 18-20 కిలోలు/హెక్టారు

**విత్తు దూరం :** 30×10 సెం.మీ. దూరంలో గొర్రుతో విత్తుకోవాలి.

**అంతర కృషి :** పెసర/మినుము పైరును 30 రోజుల వరకు కలుపు బారినుండి రక్షించుకోవాలి. 20 రోజులు, 30 రోజుల దశలో గొర్రు / దంతి ద్వారా అంతరకృషి చేస్తే కలుపు నివారణతో బాటు తేమను గూడా నిలుపు కోవచ్చు. కలుపు అధికంగా ఉండే భూములలో అయితే విత్తిన వెంటనే పెండిమిథాలిన్ 30% ఎకరాకు 1.0-1.4 లీటర్లు చొప్పున విత్తిన వెంటనే గానీ, మరసటి రోజు గానీ పిచికారి చేయాలి.

### కంది

**అంతర పంటలు :** కంది + జొన్న / మొక్కజొన్న / సజ్జ (1:2), కంది + పెసర / మినుము / సోయాచిక్కుడు / వేరుశనగ (1:7) నిష్పత్తిలో వేసుకోవాలి.

**రకాలు :** ముఖ్యంగా మన ప్రాంతానికి 170-180 రోజులకు పంటకు వచ్చే మధ్యకాలిక రకాలు అనువైనవి. వీటిలో ఎల్.ఆర్.జి. 105, టి.ఆర్.జి. 59, ఎల్.ఆర్.జి. 52, ఎల్.ఆర్.జి. 41, ఐ.సి.పి.ఎల్. 85063 (లక్ష్మి), ఐ.సి.పి. 8863 (మారుతి), ఐ.సి.పి.ఎల్. 87119 (ఆశ) రకాలు ముఖ్యమైనవి.

**నేలలు - నేల తయారీ :** మురుగు నీరు పోవు వసతి గల భూములు అనువైనవి. వేసవిలో తొలకరి వర్షాలు పడగానే గొర్రుతో మెత్తగా దున్నాలి. ఆఖరు దుక్కిలో హెక్టారుకి 20 కిలోల నత్రజని, 50 కిలోల భాస్వరము నిచ్చు ఎరువులు వేసి కలియదున్నాలి. విత్తుటకు ముందు 10 కిలోల విత్తనానికి 200 గ్రా. రైజోబియం కల్చరును పట్టించి విత్తుకోవాలి.

**విత్తు సమయము :** జూన్, జులై మాసాలు అనువైనవి.

**విత్తన మోతాదు :** 5-6 కిలోలు/హెక్టారుకు, నేల స్వభావాన్ని బట్టి 120×20 సెం.మీ. నుండి 240×20 సెం.మీ. వరకు.

**కలుపు నివారణ :** కలుపు బెడద ఎక్కువగా ఉన్నపుడు విత్తిన వెంటనే (24 గంటలలోపు) ఎకరానికి 1.0-1.4 లీ. పెండిమిథాలిన్ 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయవలెను.

**డా॥ యం. వి. రమణ,** ప్రధాన శాస్త్రవేత్త (అపరాలు)
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం. లాం, గుంటూరు.
చరవాణి నెం : 99896 25215

## చెఱకు



- ఉత్తరకోస్తా ప్రాంతంలో వర్షాధారపు చెఱకు సాగుకు నేలను లోతు దుక్కి చేసి, ఎకరాకి 10 టన్నుల చొప్పున బాగా మాగిన పశువుల ఎరువును వేసి కలియదున్నాలి.
- 60 సెం.మీ. ఎడంలో లోతు చాళ్ళు వేసుకోవాలి.
- చెఱకు ముచ్చెలను 10% సున్నపు ద్రావణంలో 60 నిమిషములు ముంచి నాటుకోవడం వలన చెఱకు మొలక శాతం పెరిగి, పంటకు నీటి ఎద్దడిని తట్టుకొనే శక్తి వస్తుంది.
- వర్షాధారపు పంటకు ఎకరానికి దుక్కిలో / చాళ్ళలో 125 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌లను వేయాలి.
- చెఱకు ముచ్చెలను చాళ్ళలో బోదెలకు ప్రక్కగా నాటుకోవడం వలన, అధిక వర్షాలకు బోదెలలో నీళ్ళు నిలబడినప్పుడు మొలక నష్టపోకుండా ఉంటుంది.
- చెఱకు ముచ్చెలను నాటిన మూడు రోజుల లోపు ఎకరానికి 2 కిలోల అట్రజిన్ లేదా 600 గ్రా. మెట్రిబ్యుజిన్ 200 లీటర్లు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ముచ్చెలు నాటిన 3 నుండి 30 రోజుల లోపు ఎకరానికి 1.25 టన్నుల చెఱకు చెత్త కప్పడం వలన నేలలోని తేమ

సంరక్షించబడి, పీక పురుగు మరియు కలుపు ఉధృతి తగ్గుతుంది.

- తేలిక నేలల్లో చెదలు సమస్య ఎక్కువగా ఉంటుంది. కనుక ముచ్చెలను ఇమిడాక్లోప్రిడ్ 48 ఎఫ్.ఎస్. 1 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపిన మందు ద్రావణలో ముంచి శుద్ధి చేసి నాటుకోవాలి.
- నాటే ముందు చాళ్ళలో "క్లోరాంట్రినిలిప్రోల్" గుళికలు ఎకరాకు 9.0 కిలోలు లేదా ఫిప్రోనిల్ గుళికలు ఎకరాకు 10.0 కిలోలు చొప్పున వేయడం వలన పీకపురుగు, చెదలు, వేరు లద్దె పురుగు నుండి పంటకు రక్షణ కల్పించవచ్చు.
- ఫిబ్రవరి, మార్చిలో నాటిన తోటల్లో (120 రోజుల వయస్సులో) చాళ్ళ మధ్య మట్టిని పదునైన పారలతో త్రవ్వి మొక్క మొదళ్ళకు ఎగద్రోయడం వలన చెఱకు పడిపోకుండా ఉండి, ఏపుగా ఎదుగుటకు దోహదపడుతుంది.
- మార్చి మాసంలో నాటిన తోటలకు నీటి వసతిని బట్టి రెండవ దఫా నత్రజని మోతాదును తొలకరి వర్షాల తదుపరి చెఱకు నాటిన 90 రోజుల లోపుగా వేయాలి.

**డా॥ టి. చిత్కళా దేవి,** ప్రధాన శాస్త్రవేత్త (చెఱకు),
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, అనకాపల్లి.
చరవాణి : 99896 25216




- వర్షాధారంగా పండించే మొక్కజొన్న పైరును విత్తుటకు జూన్ 15 నుండి జూలై 15 వరకు అనుకూల సమయం. జూన్ 15 నుండి జూలై 15 వరకు దీర్ఘ కాలిక మరియు జూలై 15 నుండి జూలై ఆఖరు వరకు స్వల్పకాలిక రకాలను విత్తుకోవచ్చు. తగిన వర్షపాతం (50 మి.మీ. కన్నా ఎక్కువ) మరియు తగినంత పదును ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలి.
- అధిక దిగుబడిని ఇచ్చే మధ్య కాలిక రకాలైన డి.హెచ్.ఎం. 117, డి.హెచ్.ఎం. 121 లేదా సిఫారసు చేయబడిన ప్రైవేటు సంకర రకాలను విత్తుకోవాలి.
- వర్షాధారంగా పండించే మొక్కజొన్న పైరులో ఎకరాకు 70-80 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులు మరియు 20 కిలోల జింక్ సల్ఫేట్ అవసరం. తొలి దఫాగా 1/3 వ వంతు నత్రజని, మొత్తం భాస్వరం, సగం పొటాష్‌ను విత్తే సమయంలో వేయాలి. ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్‌ను మూడు పంటల కొకసారి దుక్కిలో వేయాలి. లోతుగా దుక్కులు దున్ని తయారు చేసిన పొలంలో 60 సెం.మీ. దూరంలో బోదెలను వేసుకోవాలి. బోదెకు ఒక వైపున 1/3 వ వంతు ఎత్తులో 20 సెం.మీ. దూరంలో విత్తుకోవాలి. బోదెలు కాలువల పద్ధతి పైరుకు నీరు అందించుటకు మరియు అధిక నీటిని బయటకి తీయుటకు ఉపయోగపడుతుంది.
- ఎకరాకు ఎనిమిది కిలోల విత్తనం వాడి విత్తిన 1-2 రోజులకు అట్రజిన్ 50% పొడి మందును ఎకరాకు 800-1200 గ్రా. 200 లీటర్ల నీటిలో కలిపి తేమ నేలపై పిచికారి చేయాలి. విత్తిన తరువాత పొలం లో నిరు నిలవకుండా చూడాలి. 30 రోజుల దశ వరకు పంటను అధిక తేమ నుండి కాపాడుకోవాలి.
- కత్తెర పురుగు ఉనికి మొక్కజొన్న మొలకెత్తిన తొలిదశ నుండి ప్రారంభమవుతుంది. పంట విత్తిన వారానికి ఎకరానికి 4-5 చొప్పున లింగాకర్షణ బుట్టలను ఏర్పాటు చేసుకుని పురుగు ఉనికిని గమినిస్తూ సకాలంలో తగు నివారణ చర్యలు చేపట్టాలి. ఈ పురుగు వలన ఆకుల పై పెద్ద పెద్ద రంధ్రాలతో పాటు, మొక్క సుడిలో పురుగు విసర్జన ఎక్కువగా కనిపిస్తుంది. దీని నివారణకు తొలి దశలోనే 5% వేప గింజల కషాయం లేదా అజాడిరెక్టిన్ వేప సంబంధ మందులు పిచికారి చేయాలి. పురుగు తీవ్రతను బట్టి పంట 8-14 రోజుల దశలో ఎమామేక్టిన్ బెంజోయేట్ 5% యస్.జి. మందును 0.4 గ్రా. లీటరు నీటికి, పంట 15-21 రోజుల దశలో స్పైనిటోరం 11.7% యస్.సి. 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు బాగా తడిచేటట్టు పిచికారి చేయాలి. రైతులు సామూహికంగా సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి ఫలితాలు వస్తాయి.

**డా॥ ఐ. సుధీర్ కుమార్,**
శాస్త్రవేత్త (మొక్కల ప్రజనన శాస్త్రం)
వ్యవసాయ పరిశోధనా స్థానం, పెద్దాపురం.
చరవాణి : 99597 92568




**పొలం తయారు చేసుకోవడం :**

వేసవి వర్షాలకు నేలలో తేమ అనుకూలంగా ఉన్నప్పుడు 2-3 సార్లు భూమిని లోతుగా దున్ని పొలం తయారు చేసుకోవాలి. దీని వలన భూమి గుల్లబారి వర్షాకాలంలో వచ్చే వర్షపు నీరు భూమిలోకి బాగా ఇంకుతుంది. భూమిలోని పురుగులు మరియు రోగకారక శిలీంద్రాలకు ఎండపడుట వలన నశిస్తాయి. కోశస్థ దశలో ఉన్న పురుగులను, గొంగళి పురుగులను పక్షులు తింటాయి. పాత పంటల అవశేషాలను, మొదళ్ళను ఏరి కాల్చివేయడం వలన కాండమును ఆశించు పురుగులను నివారించుకోవచ్చును. దున్నే ముందు పశువుల ఎరువులను పొలంలో వేసి బాగా కలియదున్నాలి. భూమిని బాగా మెత్తగా దున్నడం వలన భూమిలో తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండడమే కాకుండా పంట మొలక శాతం కూడా వృద్ధి చెందుతుంది.

**విత్తన సేకరణ :** అధిక దిగుబడినిచ్చు రకాలను ఎంపిక చేసుకొని విత్తనాలను సేకరించి పెట్టుకోవాలి.

**జొన్న :**

**రకాలు :** సి.యస్.వి. 10, సి.యస్.వి. 11, సి.యస్.వి. 13 మరియు సి.యస్.వి. 15, సి.యస్.వి. 17, సి.యస్.వి. 20 మరియు సి.యస్.వి. 23.

**హైబ్రిడ్స్ :** సి.యస్.హెచ్. 10, సి.యస్.హెచ్. 13, సి.యస్.హెచ్. 14, సి.యస్.హెచ్. 16, సి.యస్.హెచ్. 18, సి.యస్.హెచ్. 21, సి.యస్.హెచ్. 23, సి.యస్.హెచ్. 25 మరియు సి.యస్.హెచ్. 30.

**విత్తన శుద్ధి :** థయోమిథాక్సామ్ మందును 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి తర్వాత థైరమ్ / కాప్టాన్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి.

**విత్తన మోతాదు :** ఎకరాకు 4 కిలోల విత్తనం సరిపోతుంది.

**విత్తు దూరం :** వరుసల మధ్య 45 సెం.మీ., వరుసలో మొక్కల మధ్య 12-15 సెం.మీ. దూరం ఉండేలా విత్తుకోవాలి.

**కలుపు నివారణ :** కలుపు మొక్కలను నివారించేందుకు అట్రాజిన్ 60% పొడి మందును ఎకరాకు 800 గ్రా. చొప్పున 250 లీటర్ల నీటిలో కలిపి విత్తిన వెంటనే లేదా 48 గంటల లోపు తడి నేలపై పిచికారి చేయాలి.

**ఎరువులు :** వర్షాధార పంటకు 24 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాష్ నిచ్చే ఎరువుల్ని వేయాలి. నీటి పారుదల పంటకు 32 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులను విత్తేటప్పుడు వేయాలి. నత్రజని ఎరువును 2 సమ దఫాలుగా విత్తేటప్పుడు ఒకసారి తరువాత మోకాలు ఎత్తు పైరులో వేయాలి.

**సజ్జ :**

**రకాలు :** ఐ.సి.యమ్.వి. 221, ఐ.సి.టి.పి. 8203, రాజ్ 171, ఐ.సి.యం.వి. 155, పి.సి, 612 మరియు ఎ.బి.వి. 04.

**హైబ్రిడ్స్ :** ఐ.సి.యమ్.హెచ్. 356, ఆర్.హెచ్.బి. 121, హెచ్.హెచ్.బి. 67 మరియు ఐ.సి.యమ్.హెచ్. 451.

**విత్తన మోతాదు :** ఎకరాకు 1.6 కిలోల విత్తనం సరిపోతుంది.

**విత్తన శుద్ధి :** 2 గ్రా. ఉప్పు ద్రావణంలో విత్తనాన్ని 10 నిమిషాలు ఉంచి ద్రావణం పైన తేలిన పదార్థాలను తీసివేయాలి. ఆరిన విత్తనానికి 6 గ్రా. మెటలాక్సిల్ 35 యస్.డి. కిలో విత్తనానికి చొప్పున కలిపి విత్తనశుద్ధి చేయాలి.

**విత్తే దూరం :** వరుసల మధ్య 45 సెం.మీ., మొక్కల మధ్య 12-15 సెం.మీ. దూరం ఉండేలా విత్తుకోవాలి.

**కలుపు నివారణ :** విత్తిన వెంటనే లేదా 2 రోజుల్లో అట్రాజిన్ 50% పొడి మందును ఎకరాకు 600 గ్రా. చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి తడి నేలపై పిచికారి చేయాలి.

**ఎరువులు :** వర్షాధార పంటకు విత్తేటప్పుడు 24 కిలోల నత్రజని, 12 కిలోల భాస్వరము, 8 కిలోల పొటాష్ నిచ్చే ఎరువులను వేయాలి. నీటి పారుదల పంటకు 32 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం మరియు 12 కిలోల పొటాష్‌ను ఇచ్చే ఎరువులను వేయాలి. నత్రజని ఎరువును 2 సమ దఫాలుగా విత్తేటప్పుడు ఒకసారి, మోకాలు ఎత్తు పైరులో మరొక సారి వేయాలి.

**రాగి :**

**రకాలు :** గోదావరి, శ్రీచైతన్య, వకుళ, తిరుమల, గౌతమి, ఇంద్రావతి, వేగావతి మరియు సువర్ణముఖి.

**విత్తన మోతాదు :** ఎకరాకు 2.5 కిలోల విత్తనంతో 5 సెంట్లలో పెంచిన నారు ఎకరా పొలంలో నాటడానికి సరిపోతుంది. (వెదజల్లే పద్ధతికి ఎకరాకు 3-4 కిలోల విత్తనం సరిపోతుంది).

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 2 గ్రా. ట్రైసైక్లోజోల్ 75% డబ్ల్యు.పి. మందును కలిపి విత్తన శుద్ధి చేయాలి.

**విత్తే దూరం :** వరుసల మధ్య 15-20 సెం.మీ. మొక్కల మధ్య 10 సెం.మీ. దూరంగా ఉండేలా నాటుకోవాలి. 21 రోజుల వయస్సు గల నారును నాటుకోవాలి.

**కలుపు నివారణ :** నారు నాటడానికి ముందు పెండిమిథాలిన్ 3 మి.లీ. లేదా అలాక్లోర్ 5 మి.లీ. లీటరు నీటికి ఎకరా చొప్పున 200 లీటర్ల మందు ద్రావణాన్ని తడి నేలపై పిచికారి చేసి కలుపును నివారించవచ్చు.

**ఎరువులు :** ఎకరాకు 24 కిలోల నత్రజని, 12 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాష్‌నిచ్చు ఎరువులను నాట్లు వేసేటప్పుడు చల్లుకోవాలి. నత్రజని ఎరువును 2 సమ దఫాలుగా విత్తేటప్పుడు ఒకసారి, మోకాలు ఎత్తు పైరులో మరొకసారి వేయాలి.

**కొర్ర :**

**రకాలు :** సూర్యనంది, యస్.ఐ.ఏ. 3085, యస్.ఐ.ఏ. 3156, గరుడ మరియు రేనాడు.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండెజిమ్ లేదా 3 గ్రా. మాంకోజెబ్ కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి.

**విత్తన మోతాదు :** ఎకరాకు 3-4 కిలోల విత్తనం సరిపోతుంది.

**విత్తు దూరం :** వరుసల మధ్య 22.5 సెం.మీ. మరియు మొక్కల మధ్య 7.5 సెం.మీ. దూరంగా విత్తుకోవాలి మరియు అంతరకృషి చేయాలి.

**కలుపు నివారణ :** విత్తిన రెండు వారాలలోపు ఒత్తు మొక్కలను తీసివేయాలి. విత్తిన 20-25 రోజులలోపు దంతితో అంతరకృషి చేసి కలుపు మొక్కలను తీసివేయాలి. కలుపు నివారించేందుకు అట్రాజిన్ 500 గ్రా. లేదా బ్యూటక్లోర్ 750 మి.లీ. ఎకరానికి చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన వెంటనే 1-2 రోజులలోపు తడి నేలపై పిచికారి చేయాలి.

**ఎరువులు :** ఎకరాకు 16 కిలోల నత్రజని, 8 కిలోల భాస్వరం విత్తేటప్పుడు ఆఖరి దుక్కిలో వేసి కలియదున్నాలి. నత్రజని ఎరువును 2 సమ దఫాలుగా విత్తేటప్పుడు ఒకసారి, మోకాలు ఎత్తు పైరులో మరొకసారి వేయాలి.

**డా॥ యం. హేమంత్ కుమార్,**
ప్రధాన శాస్త్రవేత్త (చిరుధాన్యాలు)
వ్యవసాయ పరిశోధనా స్థానము, పెరుమాళ్ళపల్లె.
చరవాణి : 99896 25227




- ఉత్తర కోస్తా ప్రాంతాలలో జూన్ నుండి జూలై చివరి వరకు రాయలసీమ జిల్లాలలో జూలై నుండి ఆగష్టు మొదటి వారం వరకు వేరుశనగ పంట వర్షాధారంగా విత్తుకోవడానికి అనుకూలము. నీటి ఆధారం క్రింద ఏ సమయంలోనైనా విత్తుకోవచ్చు.
- వేరుశనగ విత్తుకోవడానికి ముందుగా మంచి రకం విత్తనాన్ని ఎంపిక చేసుకొని విత్తుకోవాలి.
- **అనువైన రకాలు :-** కదిరి మరియు తిరుపతి పరిశోధనా స్థానాల నుండి విడుదల చేయబడిన కదిరి 6, కదిరి 7 మరియు 8, కదిరి 9, కదిరి హరితాంధ్ర, కదిరి అమరావతి, కదిరి చిత్రావతి, కదిరి లేపాక్షి, ధరణి, నిత్యహరిత, ధీరజ్, ప్రగతి వంటి రకాలు ఖరీఫ్ సాగుకు అనుకూలము.
- విత్తే ముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలి. విత్తన శుద్ధి కొరకు ఒక కిలో విత్తనానికి 1 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ 600 యఫ్.ఎస్. మందును 6 మి.లీ. నీటిలో కలిపి పట్టించిన అరగంట తరువాత 1.0 గ్రాము టెబ్యుకోనజోల్ 2 డి.యస్. లేదా 3 గ్రాములు మాంకోజెబ్ 75% డబ్ల్యు.పి. లేదా 2 గ్రాముల స్ప్రింట్ పొడి మందును కలిపి విత్తనాలకు పట్టించి విత్తుకోవాలి.
- విత్తుకొనే ముందు దుక్కిలో ఎకరానికి 4-5 టన్నుల సేంద్రీయ ఎరువును వేయాలి. భూసారానికి అనుగుణంగా సూటి ఎరువులైన నత్రజని కొరకు యూరియా (18 కిలోలు), భాస్వరం కొరకు సింగల్ సూపర్ ఫాస్ఫేట్ (100 కిలోలు) మరియు పొటాష్ కొరకు మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (35 కిలోలు) ను సిఫారసు చేసిన మోతాదులో ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. జింక్ సల్ఫేట్ ఎకరానికి 20 కిలోలు పైన తెలిపిన ఎరువులలో కలపకుండా వేరుగా చల్లుకోవాలి. కదిరి 7 బోల్డ్, కదిరి అమరావతి, కదిరి చిత్రావతి, కదిరి లేపాక్షి రకాలకు పై ఎరువుల మోతాదును నీటి పారుదల క్రింద రెట్టింపు మోతాదులో వేసుకున్నట్లయితే అత్యధిక దిగుబడి సాధించవచ్చు.
- కాండం కుళ్ళు వైరస్ తెగులు ఆశించే ప్రాంతాలలో పొలం చుట్టూ సజ్జ / జొన్నతో మేరసాళ్ళు (4-6 సాళ్ళు) వేసుకోవాలి.
- వేరుశనగ విత్తే సమయంలో పొలంలో ఒక చదరపు మీటరుకు

33 మొక్కలు ఉండేటట్లుగా చూడాలి. విత్తన పరిమాణంను బట్టి ఒక ఎకరానికి 50-60 కిలోలు విత్తనాన్ని విత్తుకోవాలి. కదిరి లేపాక్షి రకానికి 32-35 కిలోల విత్తనాన్ని (30×15 సెం.మీ.) ఎడంగా విత్తుకోవాలి.

- మంచి విత్తనాలతో పాటు ముడతలు లేని చిన్న సైజు గింజలను కూడా విత్తనంగా వాడుకోవచ్చును.
- అంతర పంటగా కందిని 7:1 నిష్పత్తిలో (వేరుశనగ 7 సాళ్ళు : కంది 1 సాలు) విత్తుకొన్నట్లయితే మంచి లాభదాయ కంగా ఉంటుంది.
- విత్తిన వెంటనే 48 గంటలు లోపల కలుపు నివారణకు పెండిమిథాలిన్ 30% ఇ.సి. అనే కలుపు నాశినిని ఒక ఎకరాకు 1.3 లీటర్లు లేదా 700 మి.లీ. స్టాంప్ ఎక్స్ట్రా ను 200 లీటర్ల నీటిలో కలిపి నేలపై పిచికారి చేయాలి.

**డా॥ కె.యస్.యస్. నాయక్**
ప్రధాన శాస్త్రవేత్త (వేరుశనగ),
వ్యవసాయ పరిశోధనా స్థానం, కదిరి.
చరవాణి : 99896 25217




- ఖరీఫ్‌లో తొలకరి వర్షాలతో నేలను తయారు చేసు కున్నట్లయితే ఈ పంటను సరైన సమయంలో విత్తటానికి వీలుపడుతుంది.
- తేలికపాటి నేలల్లో జూన్ మరియు జులై మాసాల్లో, బరువు నేలల్లో ఆగష్టు రెండవ పక్షంలో విత్తుకోవచ్చు.
- ఈ పంట సాగుకు నీరు నిలువ ఉండని తటస్థ భూములైన ఎర్ర, చల్కా, ఇసుక, రేగడి మరియు ఒండ్రు నేలలు అను కూలమైనవి. నేల ఉదజని సూచిక 6.5-8.0 ఉన్న నేలలు ఈ పంట సాగుకు అనుకూలమైనది.
- ఈ పంట అధిక తేమను తట్టుకోలేదు కనుక మురుగు నీరు పోమే సౌకర్యం ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలి.
- భూసార పరీక్షల ఆధారంగా పోషక యాజమాన్యం చేపట్టాలి. ఎకరాకు 3 టన్నుల చివికిన పశువుల ఎరువును విత్తే 2-3 వారాల ముందు వేయాలి. భాస్వరం మధ్యస్థం నుండి అధికంగా ఉన్న నేలల్లో భాస్వరం వేయకపోయినా దిగుబడులు ఏ మాత్రం తగ్గవు. ఆఖరు దుక్కిలో 26 కిలోల యూరియా, 150 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి.
- పంట సాగు చేస్తున్న పొలాల్లో కాని, గట్లపై కాని వయ్యారి భామ కలుపు మొక్కలను సమర్ధవంతంగా నివారించగలిగితే నెక్రోసిస్ వైరస్ తెగులు ఉధృతిని అరికట్టవచ్చు. ఈ తెగులు అధికంగా సోకే ప్రాంతాలలో థయోమిథాక్సామ్ 4 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 5 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి.
- ఎకరాకు 2 కిలోల విత్తనాన్ని బరువు నేలల్లో 60 సెం.మీ. × 30 సెం.మీ. దూరంలో, తేలిక నేలల్లో 45 సెం.మీ. × 20-25 సెం.మీ. దూరంలో విత్తుకోవాలి.

**డా॥ యస్. నీలిమ,** శాస్త్రవేత్త (మొక్కల ప్రజనన శాస్త్రం)
చరవాణి : 73820 13738
**డా॥ కె. వెంకటరమణమ్మ,** శాస్త్రవేత్త (మొక్కల తెగుళ్ళ శాస్త్రం)
చరవాణి : 99088 29618
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, నంద్యాల.




- ఆముదము పంటను అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు. చవుడు నేలల్లో మరియు నీరు నిలువ ఉండే నేలల్లో పండించరాదు.
- ఖరీఫ్‌లో ఆముదము పంట సాగుకు జూన్ మరియు జులై మాసాలు చాలా అనుకూలమైనవి. తొలకరి వర్షాలు పడి నేలలో సరియైన తేమ శాతం ఉన్నప్పుడు కల్టివేటర్ లేక డిస్క్ నాగలితో ఒకసారి దున్ని గుంటకతో చదును చేసుకోవాలి.
- ఎకరానికి 2 టన్నుల పశువుల ఎరువును దుక్కిలో వేసి కలియ దున్నాలి. విత్తేటప్పుడు 12 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం మరియు 12 కిలోల పొటాషియం ఇచ్చే సూటి ఎరువులను వేసుకోవాలి.
- రైతులు మంచి దిగుబడినిచ్చే రకాలు లేదా సంకర జాతి రకాలకై ఈ క్రింది ఇచ్చిన చిరునామాలను సంప్రదించగలరు. క్రాంతి, హరిత, కిరణ్, ప్రగతి సూటి రకాలను మరియు పి.సి.హెచ్-111, పి.సి. హెచ్.-222 అను హైబ్రిడ్‌లను

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, పాలెం నుండి పొందవచ్చు. జ్యోతి, జ్వాల, డి.సి.ఎస్.-107 సూటి రకాలను మరియు డి.సి.హెచ్.-519, డి.సి.హెచ్.-177, ఐ.సి.హెచ్-66 హైబ్రిడ్‌లను అఖిల భారత నూనె గింజల పరిశోధనా సంస్థ, రాజేంద్ర నగర్, హైదరాబాద్ నుండి పొందవచ్చు.

- ఆముదం పంటను ఏక పంటగా వేసినప్పుడు నేలలను బట్టి లేదా వర్షపాతాన్ని బట్టి సాధారణంగా ఒక ఎకరా పొలానికి సుమారుగా 2 కిలోల విత్తనం సరిపోతుంది.
- ఒక కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్ / కాప్టాన్ పొడి మందును కలిపి విత్తన శుద్ధి చేయటం వలన మొలక కుళ్ళు తెగులు (ఫైటోఫ్తోరా బ్లైట్), ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెగులు మరియు కొంతవరకు వడలు తెగులును అరికట్టవచ్చు. వడలు తెగులు ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కిలో విత్తనానికి 3 గ్రా. కార్బండెజిమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మా విరిడితో విత్తనశుద్ధి చేయాలి.
- వర్షాధారంగా సాగు చేసినప్పుడు అధిక దిగుబడికై సిఫారసు చేసిన 90 × 60 సెం.మీ.ల కనీస దూరం పాటించాలి. డ్రిప్పు పద్ధతిలో లేటరల్‌కు, లేటరల్‌కు మధ్య 120 సెం.మీ. దూరము, డ్రిప్పుకు డ్రిప్పుకు మధ్య దూరము 45 సెం.మీ. 4 లీ. డిశ్చార్జి గల డ్రిప్పులు వాడి 2 $^1/_2$-8 గంటలు మూడు రోజుల కొకసారి నీటిని ఇస్తే మంచి దిగుబడులను సాధించవచ్చును.
- ఎద్దుల వెంట గొర్రుతో విత్తటం, బోదెల మీద చేతితో విత్తటం మామూలు పద్ధతి. అనంత విత్తు పరికరంతో ఆముదమును తక్కువ సమయంలో అధిక విస్తీర్ణంలో విత్తవచ్చు.
- ఆముదంలో అంతర పంటలుగా వేరుశనగ 1:5 నిష్పత్తిలో సజ్జ / జొన్న / గోరు చిక్కుడు / అలసంద పంటలు 1:2 నిష్పత్తిలో, కంది పంట 1:1 నిష్పత్తిలో వేయవచ్చు.
- విత్తిన 7-10 రోజులలో మొలక వస్తుంది. విత్తిన 15-20 రోజులకు కణుపుకు ఒకే మొక్క ఉండే విధంగా ఒత్తు మొక్కలను పీకి వేయాలి. అదే సమయంలో విత్తనం మొలవని చోట కొత్త గింజను విత్తుకోవాలి.

**డా॥ ఎ.వి.ఎస్. దుర్గాప్రసాద్,**
శాస్త్రవేత్త (మొక్కల ప్రజనన శాస్త్రం), చరవాణి : 95817 00298
**డా॥ వై. పవన్ కుమార్ రెడ్డి**, శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం)
వ్యవసాయ పరిశోధనా స్థానం. అనంతపురము.
చరవాణి : 99669 70300




- మే నెలలో వేసిన నువ్వు మొలకెత్తి చిన్న మొక్కలుగా ఉంటుంది. మొక్కకి మొక్కకి మధ్య 15 సెం.మీ. ఉండేలా ఎక్కువగా ఉన్న మొక్కలను తీసివేయాలి.
- విత్తిన 30 రోజులకు 8 కిలోల నత్రజని వేసి నీరు పెట్టాలి.
- వరుసలలో వేసిన పంటలో గొర్రుతో అంతరకృషి చేసి కలుపు నివారించాలి. వెదజల్లిన పంటలో వీలైనంత వరకు కలుపుని నివారించాలి.
- ఆకుమచ్చ తెగులు ఆశిస్తే, మాంకోజెబ్ 3 గ్రా. లీటరు నీటికి చొప్పున లేదా కార్బండెజిమ్ 1 గ్రా. లీటరు నీటికి చొప్పున కలిపి చల్లుకోవాలి.

**డా॥ టి. తులసీ లక్ష్మీ**
శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం) మరియు అధిపతి,
వ్యవసాయ పరిశోధనా స్థానం,
యలమంచిలి, విశాఖపట్నం జిల్లా.
ఫోన్ నెం. 89853 70076




- ప్రతి సంవత్సరం చాలా మంది రైతులు తమ పొలంలో కల్టివేటర్‌తో దుక్కి చేయడం వల్ల భూమి లోపల గట్టిపొర ఏర్పడడం జరుగుతుంది. కావున, రైతులు తమ పొలాన్ని చిజిల్ నాగలి లేదా సబ్ సాయిలర్‌తో సుమారు 45-70 సెం.మీ. మేర వాలుకు అడ్డంగా లోతు దుక్కులు ప్రతి 2 మీ. దూరంలో (2 సంవత్సరాలకు ఒక సారి) చేయడం వల్ల భూమి లోపల ఉన్న గట్టి పొర విచ్ఛిన్నమై, పడిన

వర్షపు నీరు భూమి లోపలి పొరల్లోకి బాగా ఇంకి పోతుంది, తద్వార మొక్క వేరు వ్యవస్థ నేల లోపలి పొరలలోనికి వ్యాపించి, అక్కడ ఉండే నిల్వ తేమను మరియు పోషకాలను గ్రహించి బెట్ట పరిస్థితులు వచ్చినప్పటికీ తట్టుకొని, అధిక దిగుబడులు పొందవచ్చు.

- పశువులు ఉన్న రైతులు పశువుల ఎరువును ఒక ఎకరాకు సుమారు 4 టన్నులు పొలానికి తోలుకొని తరువాత దుక్కి దున్నవలెను.
- పంటల కోత అనంతరము గొర్రెలు, మేకలు ఉన్న చోట పొలంలో జీవాల మంద కట్టడం ద్వారా భూసారాన్ని పెంచవచ్చు.
- తొలకరి వర్షాలు పడిన వెంటనే డిస్క్ నాగలి / రెక్కల నాగలి / 5 లేదా 7 రెక్కల బాతు కాళ్ళ నాగలితో గానీ వాలుకు అడ్డంగా లోతు దుక్కులు (సుమారు 30 సెం.మీ.) చేసినట్లయితే పడిన వర్షపు నీరు అంతా భూమిలోనికి ఇంకి పోతుంది. అంతే కాకుండా బహువార్షిక సమస్యాత్మక కలుపు మొక్కలైన తుంగ, గరిక వేర్లు, దుంపలు మరియు పురుగుల లార్వాలు, గుడ్లు భూమిపై చేరి ఎండ వేడిమికి గురై చనిపోతాయి.
- ఎర్ర నేలల్లో, జూన్ నెలలో ఋతుపవనాల రాక ప్రారంభమైన తర్వాత 7 నుండి 10 రోజుల్లో కనీసం 50 మి.మీ. వర్షము మరియు నల్లరేగడి నేలల్లో కనీసం 70 మి.మీ. వర్షము పడిన తరువాత మాత్రమే విత్తుకోవాలి.
- సాధారణంగా మన రాష్ట్రంలో వర్షాధారపు పండించే పంటలు పండించే కాలము జూన్ రెండవ వారంలో ప్రారంభమై, అక్టోబర్ చివరి వరకు ఉంటుంది. ఆయా ప్రాంతాలలో కురిసే వర్షము, భూమిలో నిల్వ ఉండే తేమను బట్టి, పంట కాల పరిమితి వర్షాధార ఎర్ర నేలల్లో 90- 150 రోజులు, నల్ల రేగడి నేలల్లో 150 -180 రోజులు ఉంటుంది. పంట పెరుగుదల కాలాన్ని అనుసరించి రైతులు అనువైన పంటలు, పంటల సరళిని మరియు రకాలను ఎంపిక చేసుకున్నట్లయితే, బెట్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు పంట నష్టం కొంతవరకూ తగ్గే అవకాశం ఉంది.

**డా॥ బి. సహదేవ రెడ్డి**
ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి, మెట్ట వ్యవసాయం
వ్యవసాయ పరిశోధనా స్థానం, అనంతపురము.
చరవాణి : 99896 25222




వివిధ రకాల పశుగ్రాస పంటలను సాగు చేయడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేసుకొని, జూన్ మాసంలో వచ్చు వర్షాలకు విత్తుకోవాలి. ఏకవార్షిక, బహువార్షిక రకాలైన జొన్న రకాలను, పశుగ్రాస సజ్జ, పశుగ్రాస మొక్కజొన్న రకాలను జూన్ మాసం వర్షాలకు అనుగుణంగా విత్తుకోవాలి. అలాగే పప్పు జాతి రకాలైన పశుగ్రాస అలసంద, స్టైలోజావ్‌తిస్, హెడ్జ్‌లూసర్న్ పంటలను కూడా జూన్ మాసం నుండి సాగు చేసుకొనవచ్చును. బహువార్షిక పశుగ్రాస గడ్డి జాతి పంటలైన నేపియర్ గడ్డి, పారాగడ్డి, అంజన్ గడ్డిలను కూడా వర్షాలు మొదలైనప్పుడు సాగు చేసుకోవాలి. అన్ని పంటలలో రకాల ఎంపిక చాలా ముఖ్యం. అధిక పచ్చి మేతనిచ్చు రకాలు, బెట్టను తట్టుకునే రకాలు, మాంసకృత్తులు అధికంగా ఉండే రకాలు మొదలగునవి వివిధ పరిస్థితులకు అనుగుణంగా ఉండేటట్లు విత్తుకోవాలి. పశు గ్రాస సజ్జలో ముఖ్యంగా జైయింట్ బాజ్రా, డ్వార్ఫ్ బాజ్రా, ఎ.పి.యఫ్.బి. 2, యన్.డి.యఫ్.బి. 2 రకాలు మంచి దిగుబడినిస్తాయి. పశుగ్రాస సజ్జలో ఏకవార్షిక రకాలైన కో.యఫ్.ఎస్. 29 లేదా 31 రకాలను విత్తుకోవాలి. పప్పు జాతి అలసందలో విజయ, ఇ.సి. 4216, బుందేల్ లోబియం రకాలు విత్తుకోవచ్చును. నేపియర్ గడ్డిలో ఎ.పి.బి.యన్. 1, కో-5, కో-4, డి.హెచ్.యన్. 6, సూపర్ నేపియర్ గడ్డి మరియు అంజన్‌గడ్డిలో కో 1, బుందేల్ అంజన్ 3 అలాగే గినియా గడ్డిలో దార్వాడ్ గినియా గడ్డి 1, హామిల్, బుందేల్ గినియా 2 రకాలను నాటుకోవచ్చును. అన్ని రకాల పంటలలో సిఫారసు చేయబడిన ఎరువులను దుక్కిలో వేసుకొని, వరుసల మధ్య తగిన దూరం పాటిస్తూ విత్తుకోవాలి. అలాగే విత్తిన వెంటనే కలుపు మందులను పిచికారి చేసుకొన్నట్లయితే ప్రధాన పంట బాగా వృద్ధి చెంది అధిక దిగుబడిని సాధించడానికి అవకాశం ఉండును.

**డా॥ యస్. తిరుమల రెడ్డి,** శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం)
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి.
చరవాణి : 94920 73308

# కందిలో వెర్రి తెగులు సమగ్ర యాజమాన్యం

డా॥ ఎల్. రాజేష్ చౌదరి, శాస్త్రవేత్త (కీటక శాస్త్రం); డా॥ ఎస్. భారతి, ప్రధాన శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం); వ్యవసాయ పరిశోధనా స్థానం, దర్శి మరియు డా॥ పి. రత్న ప్రసాద్, సహా పరిశోధనా సంచాలకులు, లాం, గుంటూరు.

మన రాష్ట్రంలో పండించే అపరాల పంటలలో కంది ప్రధానమైనది. కంది దాదాపు 5,77,000 ఎకరాలలో సాగు చేయబడుచున్నది. కంది పంట ఖరీఫ్ లో అధిక విస్తీర్ణంలోను మరియు రబీలో కూడా కొంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. కంది పంట విస్తీర్ణం మన రాష్ట్రంలో క్రమేపి పెరుగుతున్నది. దీనికి ముఖ్య కారణం మన వాతావరణ పరిస్థితులు మరియు కంది పంట బెట్ట పరిస్థితుల్లోను తేలిక పాటి నేలల్లో వర్షాధారంగా సాగు చేయడానికి అనువైన పంట. కంది మన రాష్ట్రంలో అధిక విస్తీర్ణంలో సాగు చేయబడు చునప్పటికీ సరాసరి దిగుబడి మాత్రం ఎకరాకు 1.5-2.0 క్వింటాళ్ళు మాత్రమే వున్నది దీనికీ ముఖ్య కారణాలు కంది పంటను ఎక్కువ శాతం వర్షాధారంగా తేలిక పాటి నేలల్లో చిన్న మరియు సన్నకారు రైతులు తక్కువ పెట్టుబడులతో సాగు చేస్తున్నారు. అంతే కాకుండా ప్రస్తుతం సాగులో వున్నవి మధ్య మరియు దీర్ఘకాలిక రకాలు పంట చివరి దశలో బెట్టకు గురి కావడం లేదా అధిక వర్షాలకు గురి కావడం, మొక్కల సాంద్రత సరైన మోతాదులో లేకపోవడం, కాయ తొలుచు పురుగులు మరియు తెగుళ్ళ ఉధృతి ఎక్కువగ ఉండటం. ఈ మధ్య కాలంలో మన రాష్ట్రంలో కంది పండించే పలు జిల్లాలో వంధ్యత్వం తెగులు లేక వెర్రి తెగులు లేక స్టెరిలిటీ మొజాయిక్ తెగులు ఉధృతి క్రమేపి ఎక్కువగా నమోదు అవుతుంది, కంది పంటలో వంధ్యత్వం తెగులు లేక వెర్రి తెగులు ఉధృతి తగ్గించడానికి అధిక దిగుబడులు సాధించడానికి సమగ్ర సస్యరక్షణ చర్యల ఆవశ్యకత ఎంతైనా ఉంది.

స్టెరిలిటీ మొజాయిక్ తెగులు, మొదట 1931లో బీహార్ రాష్ట్రంలోని పూసా నుండి గుర్తించడం జరిగింది, ఆ తరువాత భారత దేశంలో వివిధ ప్రాంతాల్లో గుర్తించారు. మన దేశంలో కంది పండించే వివిధ ప్రాంతాలలో ఈ వెర్రి తెగులు సమస్య





వెర్రి తెగులు

వాతావరణంలో మార్పులు (గాలి, తేమ శాతం, ఉష్ణోగ్రతలు మరియు సాగు చేసే రకాలు) బట్టి తెగులు ఉధృతి కనపడుతుంది. ఈ తెగులును వివిధ ప్రాంతాలలో లో గొడ్డు మోతు తెగులు లేక వెర్రి తెగులు లేక ఆకుపచ్చ ప్లేగ్ లేదా వంధ్యత్వ తెగులు అని అంటారు. గొడ్డు మోతు తెగులు వచ్చినప్పుడు కంది మొక్కలో పూత రాదు కేవలం ఆకులు మాత్రం చిన్నవిగా మారి పత్రహరితం రంగు మారిపోతుంది. తెగులు సోకిన మొక్కలలో ఆకులు చిన్నవిగా మారి మరియు ఎక్కువ కొమ్మలు కలిగి ఉంటాయి, మొక్కలకు పూత మరియు కాయ ఏర్పడదు. అనుకూల వాతావరణ పరిస్థితిలో తెగులు చాల వేగంగా వ్యాప్తి చెందుతుంది. వెర్రి తెగులు పంట విత్తిన 30-45 రోజుల లోపు వచ్చినట్లు అయితే తెగులు ఉధృతిని బట్టి పంటలో దాదాపు 95-100% దిగుబడులు తగ్గి పంట పూర్తిగా నష్టపోయే అవకాశం ఉంది.

ఈ తెగులు మొక్క మొత్తానికి ఆశించవచ్చు లేదా కొన్ని కొమ్మలకు మాత్రమే రావచ్చు. మొక్కలో వంధ్యత్వ తెగులు సోకినప్పుడు రకాలను బట్టి మరియు అక్కడ ఉండే వాతావరణం



తేలికపాటి మొజాయిక్ మరియు పాక్షిక వంధ్యత్వం

బట్టి వివిధ లక్షణాలు గుర్తించవచ్చు. ఈ తెగులు లక్షణాలు మొక్కల వయస్సు మరియు వైరస్ బలంపై ఆధారపడి ఉంటాయి. మొదటిగా ఆకులపైన ముదురు ఆకుపచ్చ బుడగల వంటి నిర్మాణాలు కనిపిస్తాయి, తరువాత ఇవి విరిగిన ఆకారాల్లో అనేక రకాలు ఆకుపచ్చ రంగులో కనిపిస్తాయి, తరువాత దశలో ఆకులు చిన్నవిగా మారిపోతాయి మరియు ఎక్కువ శాఖీయ పెరుగుదల ఉండి మొక్క గిడసబారి పోతుంది. తెగులు లక్షణాలు రకాలను మరియు మొక్క తట్టుకునే శక్తిని బట్టి మారుతాయి. ఇందులో భాగంగా తెగులును మూడు లక్షణాలుగా విభజించవచ్చు 1) తీవ్రమైన మొజాయిక్ మరియు వంధ్యత్వం 2) తేలికపాటి మొజాయిక్ పాక్షిక వంధ్యత్వం మరియు 3) రింగ్ ఆకారం లాంటి మచ్చలు మరియు వంధ్యత్వం గుర్తించదగినది.

తెగులు లక్షణాలు పంటలో సంక్రమణ సమయం మీద ఆధారపడి ఉంటాయి. మొక్కల మొదటి దశలో తెగులు సోకినప్పుడు తెగులు లక్షణాలు 10-15 రోజుల తర్వాత కనపడి ఆ లక్షణాలు మొక్క పుష్పించే సమయం దాకా ఉండి పూత రాకుండవుతుంది. మొక్క కొంత ఎదిగిన తరువాత (60-70 రోజులకు) తెగులు సోకితే లక్షణాలు తక్కువగా కనపడుతాయి మరియు మొక్కపై కొన్ని కొమ్మలకు మాత్రం వ్యాపిస్తుంది అటువంటి మొక్కలలో 20-50% పూత గమనించవచ్చు. రైతులు సాధారణంగా ఈ తెగులును పూత రానప్పుడు మాత్రమే గమనించడం జరుగుతుంది అందువలన నష్టం తీవ్రత ఎక్కువగా వుంటుంది.

వంధ్యత్వ తెగులు అనేది ఒక వైరస్ తెగులు, ఈ తెగులు నల్లి (అసిరియా కజాని/ ఇరియోఫిడ్) ద్వారా వ్యాప్తి చెందుతుంది. అసిరియా కజాని పురుగు జాతికి చెందినది కాదు ఇది అకారి వర్గానికి చెందినది ఇది చాలా సూక్ష్మంగా ఉండి కంటికి కనబడదు. దీని నోటి భాగములలో చిన్నటి సూదిలాంటి భాగం ఉంటుంది దాని ద్వారా ఆకుల మీద గుచ్చి వైరస్‌ను వ్యాప్తి చేస్తాయి. ఈ నల్లి గాలిలో దాదాపు 2 కి.మీ. వరుకు ప్రయాణిస్తుంది మరియు గాలి ద్వారానే వేరే పొలాలకు విస్తరిస్తాయి. ఈ నల్లి జీవిత కాలం కేవలం రెండు వారాలు మాత్రమే అందులో గ్రుడ్డు దశ మరియు రెండు పిల్ల దశలు ఉంటాయి. తల్లి మరియు పిల్ల పురుగులు ఆకుల అడుగు భాగాన ఉండి రసం పీలుస్తూ తెగులును వ్యాప్తి చేస్తాయి. ఇది వైరస్ తెగులు అవడం వలన దీని నివారణకు తెగులును వ్యాప్తి చేసే నల్లిని నివారించుకోవాలి.

## సమగ్ర యాజమాన్య పద్ధతులు

- గత పంట తాలూకా తెగులు సోకిన మొక్కలు మరియు పంట అవశేషాలను సమూలంగా నాశనం చేయాలి.
- ధృవీకరించబడిన విత్తన సంస్థల నుండి ఆరోగ్యకరమైన మరియు తెగులును తట్టుకునే విత్తనం వేసుకోవాలి.
- విత్తిన తర్వాత పంట కాలంలో క్రమం తప్పకుండా పొలాల్లో వ్యాధి లక్షణాల కోసం పరీక్షిస్తూ ప్రభావితమైన మొక్కలను ఎప్పటి కప్పుడు తీసివేసి నాశనం చేయాలి.
- మొదటిగా తెగులు సోకిన మొక్కలను తీసేవేసి వాటిని పాతిపెట్టాలి లేక తగలబెట్టాలి
- పొలంలో మొక్కల సాంద్రత సరిగ్గా ఉండేటట్లు చూసుకోవాలి.
- ఈ తెగులను తట్టుకునే రకాలైన ఐ.సి.పి.ఎల్.-87119, ఐ.సి.పి.ఎల్.-85063 మరియు బి.ఎస్. యం.ఆర్.- 756, 853 లను ఎన్నుకొని సాగు చేయవలెను. లాం ఫారం నుండి విడుదలైన ఎల్.ఆర్. జి.105 (కృష్ణ) ఈ తెగులును తట్టుకుంటుంది.
- ఈ తెగులు నల్లి ద్వారా వ్యాప్తి చెందుతుంది కాబట్టి నల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకపు పొడి లేదా 4 మి.లీ. డైకోఫోల్ మందును ఒక లీటరు నీటికి కలిపి విత్తిన 30-35 రోజులకు మరియు 60-65 రోజులకు ప్రోపర్గైట్ 57% ఇ.సి. 2 మి.లీ. లేదా ఫెంపైరోక్సిమాటే 5% ఇ.సి. 1.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకుంటే నల్లిని నివారించి తద్వారా తెగులు వ్యాప్తిని తగ్గించవచ్చును.

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : 98447 91371

# విశ్వవిద్యాలయంలో లభించు విత్తనాలు

డా॥ యం. వెంకటరాములు, సీనియర్ శాస్త్రవేత్త (విస్తరణ); డా॥ ఎ. లలిత, సీనియర్ శాస్త్రవేత్త (విస్తరణ)
డా॥ ఎ. మనోజ్, శాస్త్రవేత్త (విస్తరణ), వ్యవసాయ సమాచార మరియు ప్రసార కేంద్రం, మరియు
డా॥ కె.ఎస్. పూర్ణిమ, అసోసియేట్ ప్రొఫెసర్ (విస్తరణ), సార్వత్రిక మరియు దూరవిద్యా కేంద్రం, లాం, గుంటూరు.

వ్యవసాయ & ఉద్యాన పంటలు మరియు పశువులకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలు / బ్రీడ్‌లు లభించు వివిధ పరిశోధనా మరియు విస్తరణ కేంద్రాల వివరాలు ఈ క్రింద వివరించడం జరిగినది.

## I. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధనా & విస్తరణ కేంద్రాలలో లభించు విత్తనాలు

| వ. సంఖ్య | పరిశోధనా / విస్తరణ స్థానం / కళాశాల | పంట పేరు | విత్తనం పేరు | విత్తన తరగతి | ఫోన్ నెంబర్లు |
|---|---|---|---|---|---|
| 1. | వ్యవసాయ పరిశోధనా స్థానం, యలమంచిలి, విశాఖపట్నం జిల్లా. | నువ్వులు | వై.ఎల్.యం. 11 | పునాది విత్తనం | 89853 70076 |
| | | | వై.ఎల్.యం. 17 | | |
| | | | వై.ఎల్.యం. 66 | ధృవీకరణ విత్తనం | |
| | | | గౌరి | | |
| 2. | వ్యవసాయ పరిశోధనా స్థానం, రాగోలు, శ్రీకాకుళం జిల్లా. | వరి | యం.టి.యు. 1061 | పునాది విత్తనం | 94905 45888 |
| | | | యం.టి.యు.1224 | | |
| | | నువ్వులు | వై.ఎల్.యం. 66 | | |
| 3. | వ్యవసాయ పరిశోధనా స్థానం, సీతమ్మపేట, శ్రీకాకుళం. | వరి | యం.టి.యు. 1061 | పునాది విత్తనం | 94404 46855<br>83099 22045 |
| | | | యం.టి.యు. 1064 | | |
| | | | యం.టి.యు. 1121 | | |
| | | | స్వర్ణ | | |
| 4. | కృషి విజ్ఞాన కేంద్రం, ఆమదాలవలస. శ్రీకాకుళం జిల్లా. | వరి | యం.టి.యు. 1210 | పునాది విత్తనం | 99896 23822<br>83093 47119<br>98490 35068 |
| | | | యం.టి.యు. 1224 | | |
| | | మినుము | ఎల్.బి.జి. 787 | పునాది విత్తనం | |
| | | | ఎల్.బి.జి. 787 | ధృవీకరణ విత్తనం | |
| | | | జి.బి.జి. 1 | ధృవీకరణ విత్తనం | |
| | | పెసర | ఐ.పి.యం. 2-14 | ధృవీకరణ విత్తనం | |
| 5. | కృషి విజ్ఞాన కేంద్రం, రస్తకుంటుబాయి, పార్వతీపురం మన్యం జిల్లా. | టమాట | అర్కా సామ్రాట్ | - | 94400 19058 |
| | | మునగ | పి.కె.యం.-1 | - | |
| | | బొప్పాయా | తైవాన్ రెడ్ లేడి (786) | - | |
| | | పసుపు | ప్రగతి | - | |
| | | కరివేపాకు | వల్లపూడి లోకల్ | - | |
| | | వరి | యం.టి.యు. 1224 | పునాది విత్తనం | |
| | | వేరుశనగ | కె 1812 (కదిరి లేపాక్షి) | పునాది విత్తనం | |
| 6. | వ్యవసాయ కళాశాల, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా. | వరి | యం.టి.యు. 1318 | చిరుసంచుల రెండవ సంవత్సరం పూర్తి అయినది. | 99485 89748<br>0883-2430465 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 7. | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు, పశ్చిమ గోదావరి జిల్లా. | వరి | యం.టి.యు. 1318 | చిరుసంచుల రెండవ సంవత్సరం పూర్తి అయినది. | 93967 49370 |
| 8. | కృషి విజ్ఞాన కేంద్రం, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా | వరి | యం.టి.యు. 1318 | చిరుసంచుల రెండవ సంవత్సరం పూర్తి అయినది. | 99896 23823<br>98481 40939 |
| 9. | వ్యవసాయ పరిశోధనా స్థానం, పెద్దాపురం, తూర్పుగోదావరి జిల్లా. | వరి | యం.టి.యు. 1318 | చిరుసంచుల రెండవ సంవత్సరం పూర్తి అయినది. | 73374 31962 |
| 10. | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం, గుంటూరు జిల్లా. | మినుము | ఎల్.బి.జి. 884 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | 89192 31096 |
| | | | ఎల్.బి.జి. 904 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | ఎల్.బి.జి. 932 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | ఎల్.బి.జి. 752<br>టి.బి.జి. 104 | ప్రజననకారుని విత్తనం<br>పునాది విత్తనం | |
| | | | <br>జి.బి.జి. 1 | ధృవీకరణ విత్తనం<br>ధృవీకరణ విత్తనం | |
| | | పెసర | ఎల్.జి.జి. 607 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | ఎల్.జి.జి. 630 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | ఎల్.జి.జి. 460 | ప్రజననకారుని విత్తనం | |
| | | | టి.యం. 96-2 | ప్రజననకారుని విత్తనం | |
| | | | డబ్ల్యు.జి.జి. 42 | ప్రజననకారుని విత్తనం | |
| | | | ఐ.పి.యం. 2-14 | ప్రజననకారుని విత్తనం<br>పునాది విత్తనం | |
| | | కంది | ఎల్.ఆర్.జి. 105 | ప్రజననకారుని విత్తనం<br>పునాది విత్తనం | |
| | | | ఎల్.ఆర్.జి. 133-33 | ప్రజననకారుని విత్తనం<br>పునాది విత్తనం | |
| | | | ఎల్.ఆర్.జి. 223 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| 11. | వ్యవసాయ పరిశోధనా స్థానం, బాపట్ల, బాపట్ల జిల్లా. | వరి | బి.పి.టి. 2782 (భవతి) | పునాది విత్తనం | 94949 97701 |
| | | | బి.పి.టి. 2595 (తేజ) | పునాది విత్తనం | |
| 12. | వ్యవసాయ కళాశాల, బాపట్ల, బాపట్ల జిల్లా. | వరి | బి.పి.టి. 5204 | పునాది విత్తనం | 98852 80283 |
| | | | బి.పి.టి. 2270 | పునాది విత్తనం | |
| | | | బి.పి.టి. 2595 | పునాది విత్తనం | |
| | | | బి.పి.టి. 2782 | పునాది విత్తనం | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 13. | వ్యవసాయ పరిశోధనా స్థానం, అమరావతి, పల్నాడు జిల్లా. | జీవన ఎరువులు | రైజోబియం, అజోస్పైరిల్లమ్, అజోటోబాక్టర్, పి.యస్.బి. (ఫాస్ఫేట్ సాల్యుబులైజింగ్ బాక్టీరియా), కె.ఆర్.బి. (పొటాషియం రిలీజింగ్ బాక్టీరియా), వి.ఎ.యం. | | 99081 16699<br>91821 15274 |
| 14. | వ్యవసాయ పరిశోధనా స్థానం జంగమహేశ్వరపురం, పల్నాడు జిల్లా. | వరి | బి.పి.టి. 5204 | ప్రజననకారుని విత్తనం<br>పునాది విత్తనం | 81069 56111<br>94941 54031 |
| | | | యం.టి.యు. 7029 | ప్రజననకారుని విత్తనం | |
| | | | జె.యం.పి. 132 | చిరుసంచుల రెండవ సంవత్సరం పూర్తి అయినది. | |
| | | కంది | ఎల్.ఆర్.జి. 52 | ప్రజననకారుని విత్తనం | |
| 15. | వ్యవసాయ పరిశోధనా స్థానం, గరికపాడు, కృష్ణా జిల్లా. | వరి | బి.పి.టి. 5204 | పునాది విత్తనం | 90145 57648 |
| 16. | వ్యవసాయ పరిశోధనా స్థానం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా. | వరి | యం.సి.యం. 100 (పాండురంగా) | పునాది విత్తనం | 94901 95904 |
| | | | యం.సి.యం. 100 | ప్రజననకారుని విత్తనం | |
| | | | యం.సి.యం. 103 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | | యం.సి.యం.109 | విడుదలకు సిద్ధంగా ఉన్న రకం | |
| | | మినుము | ఎల్.బి.జి. 787 | పునాది విత్తనం | |
| 17. | వ్యవసాయ పరిశోధనా స్థానం, ఘంటశాల, కృష్ణా జిల్లా. | వరి | యం.టి.యు.1061 | ప్రజననకారునివిత్తనం | 08671-254499<br>92488 38628 |
| | | | ఐ.ఆర్. 64 | ప్రజననకారుని విత్తనం | |
| | | | బి.పి.టి. 2595 | పునాది విత్తనం | |
| | | | యం.టి.యు. 1061 | పునాది విత్తనం | |
| | | మినుము | జి.బి.జి. 1 | ప్రజననకారుని విత్తనం | |
| | | | జి.బి.జి. 45 | | |
| | | పెసర | జి.జి.జి. 1 | | |
| 18. | కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల, కృష్ణా జిల్లా. | వరి | యం.టి.యు. 1061 | పునాది విత్తనం | 80082 01253<br>94936 11464 |
| | | మినుము | ఎల్.బి.జి. 752 | పునాది విత్తనం | |
| | | | ఎల్.బి.జి. 787 | పునాది విత్తనం | |
| | | | ఎల్.బి.జి. 752 | ధృవీకరణ విత్తనం | |
| | | | ఎల్.బి.జి. 787 | ధృవీకరణ విత్తనం | |
| 19. | కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు, ఎన్.టి.ఆర్.జిల్లా. | వరి | బి.పి.టి. 5204 | పునాది విత్తనం | 99896 23824 |
| 20. | వ్యవసాయ పరిశోధనా స్థానం, దర్శి, ప్రకాశం జిల్లా. | కంది | లక్ష్మీ (ఐ.సి.పి.ఎల్.85063) | ప్రజననకారుని విత్తనం | 98447 91371 |
| | | | ఎల్.ఆర్.జి. 52 | పునాది విత్తనం | 94907 84669 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 21. | వ్యవసాయ పరిశోధనా స్థానం, చినపావని, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా. | మినుము | టి.బి.జి. 104 | పునాది విత్తనం | 86398 58330 |
| | | నువ్వులు | వై.యల్.యం. 66 | నమ్మదగిన విత్తనం | |
| 22. | కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి, ప్రకాశం జిల్లా. | కంది | ఎల్.ఆర్.జి. 52 | పునాది విత్తనం | 99896 23827 |
| | | మినుము | టి.బి.జి. 104 | ధృవీకరణ విత్తనం | |
| 23. | వ్యవసాయ పరిశోధనా స్థానం, పెరుమాళ్ళపల్లె, చిత్తూరు జిల్లా. | రాగి | వకుళ | ప్రజననకారునని విత్తనం | 79819 29538 |
| | | కొర్ర | ఎస్.ఐ.ఎ. 3156 | పునాది విత్తనం | 87906 38715 |
| | | వేరుశనగ | కదిరి లేపాక్షి | ప్రజననకారుని విత్తనం | 99896 25227 |
| 24. | కృషి విజ్ఞాన కేంద్రం, కలికిరి, అన్నమయ్య జిల్లా. | కంది | ఎల్.ఆర్.జి. 105 | ధృవీకరణ విత్తనం | 80085 00320 |
| | | ఉలవలు | సి.ఆర్.హెచ్.జి. 18ఆర్ | పునాది విత్తనం | |
| | | | సి.ఆర్.హెచ్.జి. 19 | ధృవీకరణ విత్తనం | |
| | | అనప | టి.ఎఫ్.బి. 2 | ధృవీకరణ విత్తనం | |
| 25. | వ్యవసాయ పరిశోధనా స్థానం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా. | వరి | ఎన్.ఎల్.ఆర్. 34449 | పునాది విత్తనం | 98853 64406 |
| | | | ఎన్.ఎల్.ఆర్. 3354 | పునాది విత్తనం | 98855 27227 |
| | | | ఎన్.ఎల్.ఆర్. 4001 | పునాది విత్తనం | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 3041 | పునాది విత్తనం | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 3238 | విడుదలకాని రకం | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 30491 | పునాది విత్తనం | |
| | | | ఎన్.ఎల్.ఆర్. 33892 | ధృవీకరణ విత్తనం | |
| 26. | వ్యవసాయ పరిశోధనా స్థానం, పొదలకూరు, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా. | పెసర | డబ్ల్యు.జి.జి. 42 | ధృవీకరణ విత్తనం | 97013 63780 |
| | | మినుము | టి.బి.జి. 104 | ధృవీకరణ విత్తనం | 94908 25239 |
| 27. | వ్యవసాయ పరిశోధనా స్థానం కావలి, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా. | నిమ్మ | బాలాజి | - | 86398 58330 |
| | | మామిడి | పెట్లూరు సెలక్షన్ 1 | - | |
| | | | బంగినపల్లి, | - | |
| | | జామ | అలహాబాద్ సఫేద | - | |
| | | ఎర్రచందనం | - | | |
| | | మునగ | పి.కె.యం. 1 | | |
| | | కరివేపాకు | - | | |
| | | దురంత | - | | |
| | | యుఫోర్బియా | - | | |
| | | బొగన్‌విల్లియా (కాగిత పూలు) | - | | |
| 28. | కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు జిల్లా. | వరి | బి.పి.టి. 5204 | పునాది విత్తనం | 99896 23828 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 29. | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, నంద్యాల, నంద్యాల జిల్లా. | జొన్న | ఎన్.టి.జె. 5 | ప్రజననకారుని విత్తనం | 97007 16834 |
| | | | ఎన్.టి.జె. 5 | నమ్మదగిన విత్తనం | 70130 20221 |
| | | | ఎన్. 15 | ప్రజననకారుని విత్తనం | 98668 84486 |
| | | | ఎన్. 15 | నమ్మదగిన విత్తనం | |
| 30. | వ్యవసాయ పరిశోధనా స్థానం, రేకులకుంట, అనంతపురం జిల్లా. | వేరుశనగ | కె – 6 | ప్రజననకారుని విత్తనం | 94416 52784 |
| | | | కె – 1812 (కదిరి లేపాక్షి) | ప్రజననకారుని విత్తనం | 99892 10879 |
| | | | టి.సి.జి.ఎస్. 1694 | విడుదలైన విత్తనం | |
| | | కంది | పి.ఆర్.జి. 176 | పునాది విత్తనం | |
| | | సజ్జ | ఎ.బి.వి. 04 | ప్రజననకారుని విత్తనం | |
| 31. | వ్యవసాయ పరిశోధనా స్థానం, కదిరి, సత్యసాయి జిల్లా. | వేరుశనగ | కదిరి 6, కదిరి లేపాక్షి (కె 1812), కదిరి అమరావతి, కదిరి 7 (బోల్డ్), కదిరి 9, కదిరి హరితాంధ్ర | ప్రజననకారుని విత్తనం | 98661 17994<br>99896 25217<br>94404 39658 |
| 32. | కృషి విజ్ఞాన కేంద్రం, కళ్యాణదుర్గ, అనంతపురం జిల్లా. | కంది | ఎల్.ఆర్.జి. 52 | నమ్మదగిన విత్తనం | 96765 82722 |
| | | వేరుశనగ | కె 6, కె 9, (కదిరి అమరావతి, కదిరి లేపాక్షి) | నమ్మదగిన విత్తనం | |
| | | శనగ | ఎన్.బి.ఇ.జి. 452 | నమ్మదగిన విత్తనం | |
| 33. | కృషి విజ్ఞాన కేంద్రం, రెడ్డిపల్లి, అనంతపురం జిల్లా. | వరి | బి.పి.టి. 5204 | పునాది విత్తనం | 77996 78807 |
| | | వేరుశనగ | కదిరి లేపాక్షి | పునాది విత్తనం | |
| 34. | కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి, యమ్మిగనూర్, కర్నూలు జిల్లా. | కంది | ఎల్.ఆర్.జి. 52 | నమ్మదగిన విత్తనం | 89196 90612 |
| | | | ఎల్.ఆర్.జి. 105 | | |
| | | | టి.ఆర్.జి. 59 | | |
| | | వేరుశనగ | కదిరి లేపాక్షి | నమ్మదగిన విత్తనం | |
| | | ఉలవలు | సి.ఎఫ్.హెచ్.జి. 22 | నమ్మదగిన విత్తనం | |
| | | శనగ | ఎన్.బి.ఇ.జి. 452 | నమ్మదగిన విత్తనం | |
| 35. | వ్యవసాయ పరిశోధనా, స్థానం, ఊటుకూరు, డా॥ వై.ఎస్.ఆర్. కడప జిల్లా. | వేరుశనగ | కదిరి – 6 | ప్రజననకారుని విత్తనం | 94409 72870 |
| 36. | కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు, డా॥ వై.ఎస్.ఆర్. కడప జిల్లా. | వేరుశనగ | కదిరి – 6 | ప్రజనన కారుని విత్తనం | 99896 23826<br>93984 62676<br>95427 42775 |
| | | రాగి | తిరుమల | నమ్మదగిన విత్తనం | |
| | | కంది | ఎల్.ఆర్.జి. 105 | నమ్మదగిన విత్తనం | |
| | | | ఎల్.ఆర్.జి. 52 | నమ్మదగిన విత్తనం | |
| | | | ఎల్.ఆర్.జి. 59 | నమ్మదగిన విత్తనం | |
| | | వేరుశనగ | ధీరజ్ | నమ్మదగిన విత్తనం | |
| | | నువ్వులు | వై.ఎల్.యం. 66 | నమ్మదగిన విత్తనం | |
| | | అలసంద | టి.పి.టి.సి. 29 | నమ్మదగిన విత్తనం | |
| | | పెసర | డబ్ల్యు.జి.జి. 42 | నమ్మదగిన విత్తనం | |
| | | నిమ్మ | పెట్లూరు పులుసు నిమ్మ | నమ్మదగిన విత్తనం | |

### ఎన్.జి.ఒ. కృషి విజ్ఞాన కేంద్రాలలో లభించు విత్తనాలు :

| వ. సంఖ్య | పరిశోధనా / విస్తరణ స్థానం / కళాశాల | పంట పేరు | విత్తనం పేరు | విత్తన తరగతి | ఫోన్ నెంబర్లు |
|---|---|---|---|---|---|
| 1. | కృషి విజ్ఞాన కేంద్రం, యాగంటిపల్లి, కర్నూలు జిల్లా. | వరి | ఎన్.డి.ఎల్.ఆర్.7 | పునాది విత్తనం | 94407 39378<br>94406 07424 |
| | | | బి.పి.టి. 5204 | | |
| | | కొర్ర | సూర్యనంది | నమ్మదగిన విత్తనం | |
| | | | రేనాడు | | |
| | | | గరుడ | | |
| | | వేరుశనగ | కె 6 | నమ్మదగిన విత్తనం | |
| | | | నిత్యహరిత | | |
| | | నువ్వులు | జె.సి.ఎస్. 1020 | నమ్మదగిన విత్తనం | |
| | | కుసుమ | ఐ.ఎస్.ఎఫ్. 764 | నమ్మదగిన విత్తనం | |
| | | కంది | ఎల్.ఆర్.జి. 52 | పునాది విత్తనం | |
| | | | పి.ఆర్.జి. 176 | | |
| | | | ఎల్.ఆర్.జి. 105 | నమ్మదగిన విత్తనం | |
| | | | ఎల్.ఆర్.జి. 133 -33 | | |
| | | | టి.ఆర్.జి. 59 | | |
| | | పెసర | డబ్ల్యు.జి.జి. 42 | నమ్మదగిన విత్తనం | |
| | | | శ్రీకా | | |
| | | మినుము | టి.బి.జి. 104 | నమ్మదగిన విత్తనం | |
| | | | జి.బి.జి. 1 | | |
| | | | వి.బి.ఎన్. 8 | | |
| | | | టి.బి.జి. 129 | | |

## II. డా॥ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయంలోని వివిధ పరిశోధనా & విస్తరణ కేంద్రాలలో లభించు విత్తనాలు/ప్రవర్ధనం మొక్కలు

| వ. సంఖ్య | పరిశోధనా/విస్తరణ స్థానం / కళాశాల | పంట పేరు | విత్తనం పేరు | విత్తన తరగతి | ఫోన్ నెంబర్లు |
|---|---|---|---|---|---|
| 1. | నిమ్మ పరిశోధనా స్థానం, పెట్లూరు. వెంకటగిరి, యస్.పి. యస్.ఆర్.నెల్లూరు జిల్లా. | నిమ్మ | పెట్లూరు పులుసు నిమ్మ | - | 73826 33670 |
| | | | బాలాజీ యాసిడ్ నిమ్మ | - | |
| | | స్వీట్ ఆరంజ్ | సాత్‌గుడి | | |
| | | డ్రాగన్ ఫ్రూట్ | రెడ్‌టైప్ | | |
| 2. | నిమ్మ పరిశోధనా స్థానం, తిరుపతి, తిరుపతి జిల్లా | నిమ్మ | బాలాజీ & పెట్లూరు | - | 73826 33671 |
| | | స్వీట్ ఆరంజ్ | సాత్‌గుడి | - | 93471 15175 |
| 3. | ఉద్యాన పరిశోధనా స్థానం, పందిరిమామిడి, రంపచొడవరం, అల్లూరి సీతారామరాజు జిల్లా | జీడి మామిడి | బి.పి.పి. 5, బి.పి.పి.8<br>బి.పి.టి. 9 | - | 08864243577<br>73826 33663 |
| | | మామిడి | బంగినపల్లి, రసాలు, కొత్తపల్లి కొబ్బరి, తోటపరి, పునస, పందూరి మామిడి, | - | 94916 88467 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | నిమ్మ | అల్ఫాన్సో, దషేరి, పెట్లూరు సెలక్షన్ -1 | - | |
| | | కరోండా & అన్నట్టో | | | |
| | | వర్మి కంపోస్టు | | - | |
| 4. | ఉద్యాన పరిశోధనా స్థానం, నూజివీడు, కృష్ణా జిల్లా. | కరోండా (లైవ్‌ఫెన్స్) | | - | 73826 33662 |
| | | మామిడి | | - | |
| 5. | ఉద్యాన పరిశోధనా స్థానం, అనంతపురం జిల్లా. | చింత | చింత అంట్లు | - | 73826 33667 |
| | | సీతాఫలం | సీతాఫలం అంటుకట్టుట | - | |
| | | ఫాల్సా | ఫాల్సా నారు | - | |
| | | మునగ | మునగ నారు | - | |
| | | కరోండా | కరోండా నారు | | |
| | | డ్రాగన్ ఫ్రూట్ | డ్రాగన్‌ఫ్రూట్ కటింగ్స్ | | |
| | | అత్తి పండ్లు | అత్తి పండ్ల మొక్కలు | - | |

## III . శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం

| వ. సంఖ్య | పరిశోధనా / విస్తరణ స్థానం / కళాశాల | పశువు / జంతువు పేరు | బ్రీడ్ రకం | విత్తన తరగతి | ఫోన్ నెంబర్లు |
|---|---|---|---|---|---|
| 1. | జాతీయ పందుల పరిశోధనా సమన్వయ ప్రాజెక్టు, తిరుపతి, శ్రీ బాలాజీ జిల్లా. | పందులు | ఎస్.వి.వి.యు.టి - 17 | | 0877 2248948 |



# గోగు పంటలో సమగ్ర యాజమాన్యం

డా॥ యల్. సూర్య నారాయణ, ప్రధాన శాస్త్రవేత్త (మొక్కల ప్రజనన శాస్త్రం); డా॥ జి. శ్రీనివాస్, శాస్త్రవేత్త (మొక్కల ప్రజనన శాస్త్రం); డా॥ యస్.యస్. మల్లీశ్వరి, సీనియర్ శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం); డా॥ వై. రాజశేఖర్, శాస్త్రవేత్త (కీటక శాస్త్రం); డా॥ బి. స్వాతి, శాస్త్రవేత్త (తెగుళ్ళ శాస్త్రం) మరియు డా॥ టి. శ్రీలత, ప్రధాన శాస్త్రవేత్త (మృత్తిక శాస్త్రం) & అధిపతి, వ్యవసాయ పరిశోధనా స్థానం, ఆమదాలవలస, శ్రీకాకుళం జిల్లా.

**నా**ర పంటలలో జనుము తర్వాత గోగు అతి ముఖ్యమైన వాణిజ్య పంట. మన రాష్ట్రంలో ఈ పంట ఎక్కువగా విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల్లో నార కొరకు సాగు చేయబడుతుంది. గోగు నారను ముఖ్యంగా పురి, గోనె సంచులు, తివాచీలు, కాగితపు ప్లేట్లు, గ్లాసులు, ప్యాకింగ్, సామాగ్రి తయారీలో గోంగూరతో పచ్చళ్ళు, చెట్నీలు, రక్షక పత్రాల నుండి సహజ రంగులు, స్క్వాష్‌లు, గృహాలంకరణ వస్తువులు, న్యూస్ ప్రింట్లు, డ్రాయింగ్ పేపర్, సీలింగ్‌కు పనికొచ్చే కార్డుబోర్డులు, పాదరక్షలు, టేబుల్ మేట్స్, డోర్‌మేట్స్, హాండ్‌బ్యాగ్స్, విత్తనం నుండి తీసిన నూనెను సబ్బుల పరిశ్రమలలోనూ చెక్క పిండి, పశువుల దాణాగాను ఉపయోగపడుతుంది. గోగు కర్రలు వంట చెరకుగా కూడా ఉపయోగపడుతుంది.



**నేలలు :** ఈ పంటను అన్ని రకాల నేలల్లో సాగు చేయవచ్చు. తేలిక రకపు గరప నేలలు, ఎర్ర నేలలు, మురుగు నీరు పోయే వసతి గల నేలలు అనుకూలం.

**రకాలు :**

| రకం | కాలపరిమితి (రోజులు) | దిగుబడి (క్వి./ఎ.) | గుణగణాలు |
|---|---|---|---|
| ఎ.ఎం.వి.7 | 130-135 | 12.0 | అధిక నార దిగుబడినిస్తుంది, వర్షాధార పంటగా అనుకూలమైనది, పురుగులు, తెగుళ్ళను ఓ మోస్తరుగా తట్టుకొంటుంది. |
| ఎ.ఎం.వి. 8 | 140-145 | 12.0 | వర్షాధార పంటగా అనుకూలమైనది, అధిక నార దిగుబడితో పాటుగా నాణ్యమైన నారనిస్తుంది. రసం పీల్చే పురుగు మరియు ఇనుప తెగులును తట్టుకొంటుంది. |
| ఎ.ఎం.వి. 9 | 140-145 | 12.0 | నార మంచి నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉంటుంది. పురుగులు, తెగుళ్ళను ఓ మోస్తరుగా తట్టుకొంటుంది. |
| ఎ.ఎం.వి. 10 | 140-145 | 12.0 | అధిక నార దిగుబడితో పాటుగా నాణ్యమైన నారనిస్తుంది. రసం పీల్చే పురుగు మరియు ఇనుప తెగులును తట్టుకొంటుంది. |

**విత్తన మోతాదు మరియు విత్తన శుద్ధి :** ఎకరానికి 5 కిలోల విత్తనం అవసరమవుతుంది. కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ లేదా 4 గ్రా. థయోమిథాక్సామ్‌ను తరువాత 2 గ్రా. మెటలాక్సిల్ ఎం.జెడ్. లేదా 3 గ్రా. మెటలాక్సిల్ లేదా 3 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి విత్తనశుద్ధి చేస్తే పంట తొలిదశలో ఆశించు రసం పీల్చు పురుగులను విత్తనం మరియు భూమి ద్వారా సంక్రమించు ఇనుప తెగులును నివారించవచ్చు.

**విత్తే కాలం :** విత్తే సమయం అనేది నేలలో ఉండే తేమ శాతం మరియు తొలకరి వర్షాలు పై ఆధారపడి ఉంటుంది. మే మొదటి పక్షం నుంచి జూన్ మొదటి పక్షం వరకు విత్తుకుంటే అధిక నార దిగుబడి వస్తుంది.

**విత్తడం :** సాంప్రదాయంగా వెదజల్లే పద్ధతిలో సాగు చేస్తారు. వరుసల్లో వేసినట్టయితే గొర్రుతో వరుసల మధ్య 30 సెం.మీ. మరియు మొక్కల మధ్య 7 నుండి 10 సెం.మీ. దూరం ఉండేటట్లు 2.5 నుండి 3 సెం.మీ. లోతులో సీడ్ డ్రిల్‌తో విత్తుకోవాలి. వెదజల్లుట పద్ధతి కన్నా వరుసలలో వేయడం చాలా ఉత్తమం.

**నీటి యాజమాన్యం :** నారగోగును వర్షాధారంగా పండిస్తారు. తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఎదురైనప్పుడు ఒకటి లేదా రెండు నీటి తడులు ఇచ్చుకోవాలి.

**ఎరువులు :** ఎకరానికి 5 టన్నుల పశువుల ఎరువు వేసుకోవాలి. ఆమ్ల భూములకు భూసార పరీక్షననుసరించి ఎకరానికి 1 టన్ను వరకు సున్నంను విత్తనం వేసే పక్షం రోజులు ముందుగా వేసి కలియదున్నాలి. ఆఖరి దుక్కిలో 18 కిలోల యూరియా, 75 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి. పైపాటుగా మరో 18 కిలోల యూరియాను విత్తిన మూడు వారాలకు మొదటి అంతరకృషి (గొప్పులో) వేయాలి. పైపాటుగా వేయలేని పక్షంలో, నీటి ఎద్దడి పరిస్థితిలో లీటరు నీటికి 2 శాతం యూరియాను, 1 శాతం మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను కలిపి విత్తిన 40 నుండి 60 రోజులలో వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు ఆకులు తడిసేటట్టు ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని పిచికారి చేయాలి.

**గోగు ఆధారిత పంట సరళి :** ఎక్కువగా లాభాలు పొందేందుకు వివిధ రకాలైన పంటలు అంతర పంటలుగా, వరుస క్రమ పంటలుగా వేయడం రైతులకు లాభదాయకం. వర్షాధార మెట్ట భూములకు గోగు పంటలో అంతర పంటలుగా మొక్కజొన్న (2:1), వేరుశనగ (3:4), గోగుచిక్కుడు (3:4) వేయవచ్చు.

**అంతరకృషి :** విత్తిన 3 నుండి 5 వారాలకు గొప్పు, కలుపు తీయడం చేయాలి. వరుసలలో వేసిన పంటలో విత్తిన 20 నుండి 25 రోజులలో గొర్రుతో అంతరకృషి చేయాలి. కలుపు తీవ్రతను బట్టి విత్తిన 7 వారాలలోపు రెండోసారి గొప్పు తవ్వాలి. సకాలంలో అంతరకృషి చేయకపోతే నార దిగుబడి దాదాపు 30 శాతం తగ్గుతుంది. మొదటి గొప్పు బదులుగా కలుపు నివారణ మందు ఎకరాకు 720 మి.లీ. ప్రిటిలాక్లోర్ 50% విత్తిన వెంటనే గానీ మరుసటి రోజు గానీ పిచికారి చేసి కలుపును సమర్ధవంతంగా నివారించవచ్చు. పైరులో గడ్డిజాతి కలుపు మొక్కలు ఎక్కువగా ఉన్నట్లైతే ఎకరాకు 480 మి.లీ. క్విజలోఫాప్ ఇథైల్ + 200 మి.లీ. ధనువిట్ కలిపి పిచికారి చేసుకోవాలి.

**పంట కోత :** నార గోగును 50 శాతం పూత దశలోను కోయడం మంచిది. గోగు కర్రలను వేర్లతో సహా పీకడం కన్నా నేల మట్టానికి కోయడం మంచిది. దీని వల్ల కర్ర త్వరగా ఊరి నాణ్యమైన నార వస్తుంది. కోసిన కర్రలను నేల మీద వేసి 2,3 రోజుల తర్వాత చిన్న చిన్న కట్టలుగా కట్టి ఊరవేతకు సిద్ధం చేసుకోవాలి. నీటి కొరత వల్ల పంట కోతకు ఊరవేయడానికి మధ్య కాల వ్యవధి ఉన్నట్టయితే కర్రను చెదలు నష్టపరుస్తాయి. ఆ పరిస్థితుల్లో చెదలును నివారించడానికి క్లోరిపైరిఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి మొదళ్ళపై పిచికారి చేయాలి.

**గోగు ఊర వేయడం, నార తీత :** గోగు కర్ర ఊరి నార తీసేందుకు సాధారణంగా 3 వారాలు పడుతుంది. ఊరేందుకు పట్టే సమయం, నీటి ఉష్ణోగ్రత, నీటి ఉదజని సూచిక, ఊరుటకు అవసరమయ్యే సూక్ష్మజీవులు, నీటిలో ఆమ్లజని, గోగు కర్రల పరిపక్వత మొదలగు అంశాలపై ఆధారపడుతుంది. ఆధునిక పద్ధతిలో అతి తొందరగా నార ఊరడానికి కావాల్సిన



సూక్ష్మజీవుల సముదాయాన్ని ఉపయోగించుట వల్ల నార ఊరే కాలం 10 రోజుల వరకు తగ్గడమే కాకుండా, కావాల్సిన నీటి పరిమాణం తగ్గుతుంది. ఈ విధానాలను అనుసరించడం వల్ల వాతావరణ కాలుష్యం బాగా తగ్గి నాణ్యమైన నార లభించి ఎక్కువ ధర పలుకుతుంది.

**సస్యరక్షణ :**

**పిండి నల్లి :** ఈ పురుగు ఎక్కువగా ఆగష్టు – సెప్టెంబరు నెలలో ఆశిస్తుంది. తల్లి మరియు పిల్ల పురుగులు మైనం వంటి తెల్లని పొడితో కప్పబడి మొక్క కొన భాగాన లేదా కణుపుల వద్ద చేరి రసాన్ని పీల్చడం వలన కణుపులు దగ్గర దగ్గరగా ఏర్పడి మొక్క చిగురు భాగం ముద్ద బంతి ఆకారంగా మారుతుంది. దీని



నివారణకు 5 మి.లీ. వేపనూనె లేదా 5 మి.లీ. కానుగ నూనె లేదా 2 మి.లీ. ప్రొపెనోఫాస్ లేదా 2 మి.లీ. ట్రైజోఫాస్ లేదా 2 మి.లీ. మలాథియాన్ లేదా 2 మి.లీ. డైమిథోయేట్ మరియు 1 మి.లీ. శాండోవిట్ లేదా టీ పాల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**పచ్చ గొంగళి పురుగు :** ఈ పురుగు ఆకులను తిని ఈనెలు మాత్రమే మిగులుస్తుంది. ఈ పురుగు పైరు తొలిదశలో అనగా జులై నుండి సెప్టెంబరు వరకు ఆశించే అవకాశం ఎక్కువ. 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 2 మి.లీ. ట్రైజోఫాస్ లేదా 2 మి.లీ. థయోడికార్బ్ లీటరు నీటికి కలిపి ఆకుల చివరలు తడిచేటట్లు పిచికారి చేయాలి.

**దీపపు పురుగులు :** ఈ పురుగులు మే నెల నుండి జులై నెల వరకు ఎక్కువగా ఆశిస్తాయి. పురుగులు ఆకుల అడుగు భాగంలో నుండి రసాన్ని పీల్చడం వలన ఆకులు క్రమేపి ఎర్రబారి ముడుచుకొని పోతాయి. పురుగు తాకిడి ఎక్కువైనచో మొక్కలు ఎదగక గిడసబారుతాయి. వీటి నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 0.25 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.2 గ్రా. థయోమిథాక్సామ్ లీటరు నీటికి కలిపి ఆకు అడుగు భాగం బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి.

**తెగుళ్ళు :**

**ఇనుప తెగులు :** ఈ తెగులు సోకిన మొక్కల భూమికి దగ్గరలో కాండం మీద ఇనుప రంగు తుప్పు మచ్చలు ఏర్పడి క్రమేపి



కాండం కుళ్ళిపోతుంది. తెగులు సోకిన మొక్కలు తేలికగా ఉండి, నార తీసేటప్పుడు పీచులుగా, ముక్కలుగా తెగిపోయి నార నాణ్యత దిగుబడి తగ్గిపోతుంది. అధిక తేమ ఉన్నప్పుడు తెగులు ఉధృతి ఎక్కువ., చేలో మురుగు నీరు పోయేటట్లు చేయాలి. తెగులు సోకిన మొక్కలను పీకి కాల్చివేయాలి. తెగులు వ్యాప్తి చెందకుండా 2.5 గ్రా. మెటలాక్సిల్ ఎం.జెడ్. లేదా 3 గ్రా. మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి తెగులు సోకిన ప్రాంతం మరియు మొక్క మొదళ్ళు తడిచేటట్లు పిచికారి చేయాలి.

**ఆకు ఎండు తెగులు :** ఈ తెగులు ఉధృతి ఎక్కువైనప్పుడు మొక్కల ఆకులు ఎండి రాలిపోవును, నివారణకు 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

**పల్లాకు తెగులు :** ఆ తెగులు వ్యాప్తి చేయు తెల్ల దోమ నివారణకు 5 మి.లీ. వేప నూనె లేదా 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 2 మి.లీ. ట్రైజోఫాస్ లేదా 2 మి.లీ. మలాథియాన్ లేదా 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసి నివారించవచ్చు.

**మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన**
**ఫోన్ నెం : 94414 30344**

# ఉల్లి నారుమళ్ళ యాజమాన్యంలో పాటించాల్సిన మెళకువలు

డా॥ పి. సుజాతమ్మ, ప్రధాన శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం), ఏరువాక కేంద్రం, కర్నూలు.



మన రాష్ట్రంలో సాగు చేసే కూరగాయ పంటలలో ఉల్లి ప్రధానమైనది. మిగతా కూరగాయల పంటలతో పోల్చి చూస్తే అత్యధిక విదేశీ మారక ద్రవ్యం ఇచ్చే పంట ఉల్లి. ఉల్లి చలి వాతావరణంలో పెరిగే పంట అయినప్పటికి, సంవత్సరం మొత్తం సాగుకు అనువైన రకాలను అభివృద్ధి చేశారు, కనుక సంవత్సరం పొడవు సాగు చేసుకోవచ్చు. ప్రధానంగా ఉల్లి పంట నారు ద్వారా సాగు చేస్తున్నప్పటికి, కొన్ని ప్రదేశాలలో నేరుగా విత్తే పద్ధతిలో సాగు చేస్తున్నారు. విత్తనాలను నేరుగా విత్తడం వలన కూలీల ఖర్చు మరియు పంట సమయం తగ్గినప్పటికి, నాణ్యమైన నారు నాటడం వలన అధిక దిగుబడితో పాటు నాణ్యమైన సమాన పరిమాణం కలిగిన గడ్డలు వస్తాయి. నారుమళ్ళ పెంపకంలో పాటించాల్సిన మెళకువలు క్రింద తెలియచేయడమైనది.

**వివిధ కాలాలలో సాగు చేయుటకు అనువైన ఉల్లి రకాలు :**

**ఖరీఫ్ :** అగ్రిఫౌండ్ డార్క్ రెడ్, అర్కానికేతన్, ఆర్కా కళ్యాణ్, అర్కాప్రగతి, ఎన్-53

**రబీ :** అగ్రిఫౌండ్ లైట్ రెడ్, అర్కానికేతన్, అర్కాప్రగతి

**నారు పోసే సమయం :** ఖరీఫ్ కాలంలో ఉల్లి సాగు కోసం మే-జూన్ నెలలలో, లేట్ ఖరీఫ్ కాలంలో ఉల్లి సాగు కోసం ఆగష్టు-సెప్టెంబర్ నెలలలో విత్తనాలు చల్లాలి. రబీ కాలంలో ఉల్లి సాగు కోసం ఇసుక, ఎర్రగరప మరియు నల్లరేగడి నేలల్లో అక్టోబర్ మాసం మధ్య నుండి నవంబర్ మాసం మధ్య వరకు నారు పోసుకోవచ్చు. ఉష్ణోగ్రతలు ఎక్కువ లేని కొండ ప్రాంతాలలో అయితే మార్చి మాసం మధ్య నుండి ఏప్రిల్ మాసం మధ్య వరకు నారు పోసుకోవచ్చు.

**నారు మడికి ఎంపిక చేసే స్థలం :** నీటి వసతికి దగ్గరగా ఉండి, బాగా దున్నిన, మంచి సత్తువ కలిగి, నీరు నిలువని ప్రదేశాలను ఎంచుకోవాలి. ఉష్ణోగ్రత 20-25 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉన్నపుడు నారు బాగా మొలకెత్తుతుంది.

**నారు మళ్ళ తయారీ :**

నేలను బాగా దున్ని, 120 సెం.మీ. వెడల్పు, 3 మీ. పొడవు గల 20 సెం.మీ. ఎత్తైన నారు మళ్ళను తయారు చేసుకోవాలి. ఇసుక నేలలైతే ఎత్తైన నారు మడులు అవసరం లేదు. నారుమడి చుట్టూ 30 సెం.మీ. వెడల్పు అయిన కాలువలను తయారు చేసుకోవాలి. ఎత్తైన నారుమళ్ళు తయారు చేసుకున్న తరువాత మడి పైన ఒక అంగుళం మందాన బాగా చివికిన పశువుల ఎరువును చల్లి బాగా కలపాలి. నారు పోయుటకు ముందు ఆ ప్రదేశాన్ని పూర్తిగా ఎండలో ఆరనివ్వాలి. నారు మడిలో మొక్కలు చనిపోవడమనేది ప్రధాన సమస్య. దీనికి కారణమైన నేలలోని శిలీంధ్రాలను సాయిల్ సొలరైజేషన్ ప్రక్రియ ద్వారా నాశనం చేయాలి. నారుమళ్ళ మీద 200-250 గేజ్ గల తెల్లని పాలిథీన్ షీట్ తో మడి మొత్తాన్ని అన్ని వైపులా మే-జూన్ నెలలలో 25-35 రోజులపాటు కప్పినట్లైతే నేలలో ఉన్న హానికర సూక్ష్మజీవులు, కలుపు మొక్కలు, కీటకాల గుడ్లు, లార్వాలు నశిస్తాయి. ప్రతి చదరపు మీటరు నారుమడికి ఒక లీటరు నీటికి కాప్టాన్/ థైరమ్ 4-5 గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేసి

శుద్ధి చేయాలి. ఒక ఎకరానికి సరిపోయే నారుమడికి 2 కిలోల ట్రైకోడెర్మా విరిడి వేసి నారుకుళ్ళు తెగుళ్ళను నివారించవచ్చు.

**విత్తన మోతాదు, విత్తన శుద్ధి మరియు విత్తుట :**

నాణ్యమైన 70% మొలక శాతం కలిగివున్న విత్తనాలను ఎంచుకోవాలి. 3 నుండి 4 కిలోల విత్తనం నుండి వచ్చిన నారు ఎకరానికి సరిపోతుంది (ఒక కిలోలో 2,75,000 ఉల్లి విత్తనాలుంటాయి). నారు కుళ్ళు రాకుండా ముందు జాగ్రత్తగా 3 గ్రా. కాప్టాన్/ థైరమ్ కిలో విత్తనానికి పట్టించి తప్పకుండా విత్తన శుద్ధి చేయాలి. 3 నుండి 4 కిలోల విత్తనాన్ని 200-250 చ.మీ. ల నారుమడిలో వరుసలలో 7 నుండి 8 సెం.మీ. దూరంలో, 1 నుండి 1.5 సెం.మీ. లోతులో పడే విదంగా పలుచగా విత్తుకోవాలి. ఎక్కువ లోతులో విత్తనాలను నాటకూడదు. దగ్గరగా నాటితే నారు సరిగ్గా మొలవక పోవడం, బలహీనంగా రావడం మరియు ఉల్లి కాడ మాడిపోవడం జరుగుతాయి. విత్తనం వేసిన తరువాత మడులపై ఎండు వరిగడ్డి గాని, ఎండు ఆకులు గాని కప్పినట్లైతే తగిన తేమ, ఉష్ణోగ్రతలు వృద్ధి చెంది మొలక బాగా వస్తుంది. మొలక వచ్చేదాక నారుమడిపై రోజ్ క్యాన్ తో మాత్రమే నీరు చల్లాలి.

**పోషకాల యజమాన్యం :**

ఆరోగ్యవంతమైన నారు కోసం విత్తే సమయంలో చదరపు మీటరుకు వర్మీ కంపోస్టు లేదా బాగా చివికిన పశువుల ఎరువు 1 కిలో, 25-30 గ్రా. సింగల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు విత్తిన 20-25 రోజులకు చదరపు మీటరుకు 3 గ్రా. యూరియా వేయాలి. నాటిన 35 రోజులకు కాల్షియం నైట్రేట్ 5 గ్రా. లు లీటరు నీటికి కలిపి చల్లాలి.

**నీటి యజమాన్యం :** మైక్రో స్ప్రింక్లర్లు లేదా డ్రిప్ ద్వారా నీటిని అందించడం మంచిది. ఇన్ లైన్ డ్రిప్పర్స్‌ను వాడేటప్పుడు 16 మీ.మీ. లాటరల్ పైపులను వదిలి, కాలువల ద్వారా నీటిని పంపేటట్లైతే ఎక్కువ నీరు ఒకేసారి పెట్టకుండా జాగ్రత్త పడాలి, లేకపోతే మొలకలు కొట్టుకొని పోతాయి. నారు సమయంలో నీటిని అధికంగా పెట్టకూడదు.

**సస్యరక్షణ :**

- నారుకుళ్ళు తెగులు సోకకుండా 10 రోజుల కొకసారి శిలీంద్రనాశకాలైన కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నారు పెరుగుదల దశలో రసం పీల్చే పురుగు ఆశించకుండా కార్బోఫ్యూరాన్ 3 జి. గుళికలు నారుమడిలో చల్లి నీరు కట్టాలి.
- నారు అంచులు ఎండిపోయినట్లు గమనిస్తే కార్బండెజిమ్ + డైథేన్ ఎమ్-45 2 గ్రా. + ఫిప్రోనిల్ 1 మి.లీ. + ఏదైనా బంక మందు 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నారు తీయడానికి రెండు వారాల ముందు కార్బండెజిమ్ 1 గ్రా. + కార్బోసల్ఫాన్ 1 మి.లీ. + ఏదైనా బంక మందు 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- 6 నుండి 9 వారాలలో నారు ప్రదాన పొలంలో నాటడానికి తయారవుతుంది. ఖరీఫ్ లో వేసే నారు 6 వారాలకు, రబీలో వేసే నారు 8 నుండి 9 వారాలకు తయారవుతుంది. నారును నారుమడి నుండి తీసిన 12 నుండి 24 గంటలలో ప్రధాన పొలంలో నాటలి. ఆరోగ్య వంతమైన నారును సరియైన సమయంలో నాటడం ద్వారా ఉల్లి పంటలో మంచి దిగుబడిని సాధించవచ్చు.

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : **99488 13842**

**గమనిక : రైతు సేవలో టోల్ ఫ్రీ నెంబర్లు**

| | | |
|---|---|---|
| ఫార్మర్స్ కాల్ సెంటర్ (ఆంగ్రూ) | : | 1800 425 0430 |
| ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్ (డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రం) | : | 155251 |
| కిసాన్ కాల్ సెంటర్ | : | 1800 180 1551 |
| ఉద్యాన శాఖ | : | 1800 425 2960 |
| శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విశ్వ విద్యాలయం | : | 1800 120 4209 |
| కిసాన్ సారధి | : | 1800 123 2175 లేదా 14426 |
| మత్స్య శాఖ | : | 1800 425 1188 |
| వాతావరణ సూచనలు (భారత ప్రభుత్వం) | : | 1800 180 1717 |


# "ఆగాకర" సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు

డా|| కె. వెంకట సుబ్బయ్య, శాస్త్రవేత్త (ఉద్యాన శాస్త్రం); డా|| జి. శాలిరాజు, శాస్త్రవేత్త (కీటక శాస్త్రం);
డా|| సి.హెచ్.ఎస్. కిషోర్ కుమార్, శాస్త్రవేత్త (తెగుళ్ళ శాస్త్రం); డా|| వి. దీప్తి, శాస్త్రవేత్త (విస్తరణ శాస్త్రం) మరియు
డా|| ఇ. కరుణ శ్రీ, కార్యక్రమ సమన్వయ కర్త, కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం.





**"ఆగాకర"** కుకుర్బిటేసి కుటుంబానికి చెందిన తక్కువ వినియోగంలో ఉన్న బహువార్షిక కూరగాయ మొక్క. దీనిలో ఉన్న పోషక విలువల రీత్యా వీటిని మధుమేహ, మలబద్ధకం నివారణకు, కంటి చూపు పెంపొందించుటకు అంతేకాక చర్మ, దగ్గు, ఆయాసం వంటి శ్వాస వ్యాధులకు, కడుపులో అల్సర్లకు, పైల్స్‌కి విరుగుడుగా కూడా వాడతారు. ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ ఈ కూరగాయ మొక్క దేశంలో కొన్ని రాష్ట్రాలలోనే అవి కూడా కొన్ని ప్రాంతాలైన ఎక్కువగా ఎత్తైన కొండ ప్రాంతాల్లో సహజ సిద్ధంగా తీగలా అల్లుకొని కాయలు కాసే పంట. కావున అధిక ఉత్పత్తికి క్రింద సూచించిన మెళకువలు పాటించినట్లయితే మంచి ఫలితాలు ఉంటాయి.





1. ఆగాకర సాగుకు అధిక వర్షపాతం, మధ్యస్త వేడి, అధిక తేమ అవసరము.

2. అన్ని రకాల నేలలు సాగుకు అను కూలంగా ఉన్న "మధ్యస్థమైన లోతు కలిగిన సారవంతమైన ఎర్ర, నల్ల, ఇసుక నేలలు పనికి వస్తాయి.
3. వీటిలో "అర్క నీలచల్ శాంతి" అనే రకమును "ఆగాకర" మరియు "ట్రీసెల్ గార్డ్" ని సంకరం జరిపి అభివృద్ధి చేయడం జరిగింది. కాయలు మధ్యస్థంగా (20 గ్రా.) ఉంటుంది. మొక్కకు సుమారుగా 15-16 కిలోల కాయలను ఇస్తుంది. ఈ రకం కాయతొలుచు పురుగును, బూజు తెగుళ్ళను, ఆంత్రక్నోస్‌ను కొంత వరకు తట్టుకొంటుంది.
4. విత్తనం ద్వారా ప్రవర్ధనం చేయడం సులవైన పద్ధతి కానీ ఆడ, మగ మొక్కలు ఉంటాయి. అంతేకాకుండా విత్తనం ద్వారా అయితే మొలక శాతం 30 శాతం మాత్రమే ఉంటుంది. అంతేకాక వచ్చిన మొక్కలలో మూడు వంతులు మగ మొక్కలు ఒక వంతు ఆడ మొక్కలు వస్తాయి. కావున ఎకరాకు 8-10 కిలోల విత్తనం అవసరమవుతుంది. పొలంలో 6 మీ. × 6 మీ. దూరంలో నాటిన స్తంభాల మధ్య 2 మీ. × 2 మీ. చొప్పున 16 మొక్కలు వస్తాయి (అనగా 36 చ.మీ.లకు). ప్రతీ 10 ఆడ మొక్కలకు 1 మగ మొక్కను విధిగా ఉంచుకోవాలి. దాదాపు 1000 ఆడ మొక్కలకు 100 మగ మొక్కలు ఉండాలి.

   ఎత్తైన నారుమడిని 4×1 మీ. సైజులో తయారు చేయాలి. వరుసల మధ్య 15 సెం.మీ., వరుసలో 10 సెం.మీ. దూరంలో విత్తనాలు విత్తాలి. వీటిపై గడ్డిని కప్పాలి. 40-45 రోజులలో మొలకలు వస్తాయి. మార్చి నెలాఖరులో నారుమడి వేస్తే జూన్‌లో నాటుటకు తయారవుతాయి.
5. దుంపల ద్వారా అయితే జూన్ నుండి అక్టోబరు మధ్య ఎక్కువగా పూసే ఆడ మొక్కలను, తక్కువ ఎత్తులో పూసే మగ మొక్కలను ఎంచుకోని వీటి దుంపలను సేకరించి మరునటి సంవత్సరం నాటుకోవచ్చు. 2-3 సంవత్సరములలో వీటికి వచ్చే పిల్ల దుంపలను కూడా విత్తనంగా వాడుకోవచ్చు.
6. శాఖల ద్వారా అయితే ఎంచుకొన్న మంచి మొక్కల తీగలను 5 కణుపులు ఉండేలాగ కత్తిరించి, సెరడిక్స్ - బి అనే వేర్లు హార్మోను పొడిలో ముంచి, ఎత్తైన నారుమళ్ళలో నాటి తడిపితే 30 రోజులలో వేర్లు వస్తాయి. వీటి వేర్లు దుంపలుగా మారి మరుసటి సంవత్సరం విత్తనం మొక్కలుగా నాటుకోవచ్చు.
7. **నాటుట :** దుంపలను గాని, విత్తనం మొక్కలను గాని 30 సెం.మీ. × 30 సెం.మీ. × 30 సెం.మీ. కొలతలు కలిగిన పెంట ఎరువుతో నింపిన గుంతలో నాటుకోవాలి. నేరుగా విత్తనాలు నాటుకోవాలంటే ప్రతీ గుంతకు 10-15 విత్తనాలు వేస్తే, 3-5 మొలకలు 40-45 రోజులలో వస్తాయి. అప్పుడు ఒక ఆడ తీగను ఉంచి మిగతావి వేరే చోట నాటుకోవాలి.
8. **పోషణ :** "ఆగాకర" లేదా తీగజాతి కూరగాయలలో దిగుబడులకు పోషకాలను సమగ్రంగా, సకాలంలో అందించాలి. విత్తే ముందు ఎకరాకు ఆఖరి దుక్కిలో 8-10 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేయాలి. నాటిన 15 రోజులకు, 30 రోజులకు, 45 రోజులకు, 50 కిలోల నత్రజనిని 3 సమ భాగాలుగా చేసి వేయాలి. రసాయనిక ఎరువులతో పాటు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులను వాడటం వలన నేల గుల్లబారి, నీటిని ఎక్కువ కాలం నిల్వ చేసుకునే శక్తి పెరుగుతుంది. అదేవిధంగా నేలలో సేంద్రీయ





కర్బన శాతాన్ని పెంచి తద్వారా జీవన ఎరువును సమర్ధవంతంగా పనిచేయుటకు కావలసిన వాతావరణాన్ని భూమిలో కరిగించి మొక్కకు, లభ్యంకాని స్థితిలో ఉన్న పోషకాలను లభ్యమగు స్థితిలోకి మార్చి మొక్క పెరుగుదలకు తోడ్పడుతుంది. అంతేకాక రసాయనిక ఎరువుల వాడకాన్ని చాలా వరకు తగ్గించవచ్చు.

9. అవసరమును బట్టి 7-10 రోజుల వ్యవధిలో నీటిని మొక్కలకు అందించాలి. మొక్క పాదుల్లో నీరు నిల్వ కుండా చూసుకోవాలి.

10. "మల్చింగ్" చేయడం వలన నేల ఉష్ణోగ్రత పెరిగి మొక్క త్వరగా పెరగడమే కాక నేల నుండి నీటి ఆవిరి తగ్గి నీరు ఆదా అవుతుంది. మల్చింగ్ వలన కలుపు సమస్యను తగ్గించడమే కాక దానికి అయ్యే ఖర్చును కూడా తగ్గించవచ్చు. ఈ మల్చింగ్‌ని నీటి సదుపాయం తక్కువగా ఉన్న ప్రాంతాలలో వేసుకోవచ్చు.

11. డ్రిప్ పద్ధతి లేదా బిందు పద్ధతిని కూరగాయల సాగులో అవలంభించడం వలన భూమిలో తేమ హెచ్చుతగ్గులు లేకుండా మొక్క పెరుగుదలకు అనుగుణంగా నీటిని, ఎరువులను సరఫరా చేయడం వలన మొక్కలు ఏపుగా పెరిగి త్వరితగతిన పక్వానికి వచ్చి అధిక నాణ్యమైన దిగుబడులను 15 నుండి 150% వరకు పొందవచ్చును. ఈ విధానాన్ని అవలంభించడం వలన 90-95 శాతం వరకు నీటి వినియోగ సామర్ధ్యం పెరిగి 21-50% వరకు సాగు నీటిని ఆదా చేయవచ్చును.

| సమస్య | నివారణ |
|---|---|
| 1. పండు ఈగ | విషపు ఎరలను పొలంలో 10-12 మూకుడులలో పోసి పెట్టాలి. (100 మి.లీ. మలాథియాన్ + 100 గ్రా. బెల్లం + 10 లీ. నీరు కలిపి విషపు ఎరలను తయారు చేసుకోవాలి.) |
| 2. మొగ్గ, కాయతొలుచు పురుగు | 0.5 గ్రా. థయోడికార్బ్‌ను ఒక లీటరు నీటికి కలిపి లేదా 2 మి.లీ. క్లోరిపైరిఫాస్‌ను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |
| 3. పేనుబంక, తామర పురుగులు | 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా డైమిథోయేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. |



12. మొక్కకు ఊతనివ్వడం లేదా పందిరి విధానాన్ని తీగజాతి కూరగాయలైన "ఆగాకర" అవలంభించడం వలన తీగలను పాకించడానికి అనువుగా ఉండటమే కాకుండా గాలి, వెలుతురు బాగా సోకి కిరణజన్య సంయోగ క్రియ బాగా జరగడం, తెగుళ్ళు, పురుగుల ఉధృతి కూడా తగ్గి నాణ్యమైన దిగుబడులు రావడానికి ఆస్కారం ఎక్కువగా ఉంటుంది.

13. ఈవిధముగా పైన చెప్పిన యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే ఆగష్టు చివరి వారం నుండి నవంబరు మొదటి వారం వరకు కాయలు వస్తాయి. వచ్చిన కాయలను వారానికి రెండు సార్లు కోయాలి. నవంబరు తరువాత తీగలు ఎండిపోవడం జరుగుతుంది. వీటిని నీరు ఇవ్వకుండా అలానే ఉంచితే దుంపలు నిద్రావస్థలో ఉండిపోయి మరల తొలకరి వర్షాలకు అదే జూన్ మాసంలో దుంపల నుండి తీగ పెరుగుదల ప్రారంభమవుతుంది. మరల ఎరువులు వేసి నీటిని ఇస్తే ఇంకో పంట వస్తుంది. ఒకవేళ వర్షాకాలంలో వర్షపాతం తక్కువైనప్పుడు 10 రోజుల కొకసారి తేలికపాటి తడులు ఇవ్వాలి.

**సస్యరక్షణ :**

"ఆగాకర" సాగులో రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్యలు గమనించినట్లయితే "పండు ఈగ", మొగ్గ, కాయతొలిచే పురుగు, పాముపొడ మరియు పేనుబంక, తామర పురుగులు ప్రధానమైనవి.

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : 94905 88603

# వివిధ పంటలలో పొటాష్ ప్రాముఖ్యత - పొటాష్ వాడకంలో మెళకువలు

డా।। పి.వెంకట సుబ్బయ్య, సీనియర్ శాస్త్రవేత్త (మృత్తిక శాస్త్రం) మరియు డా।। కె.అన్నీ మృధుల, సీనియర్ శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం)& అధిపతి, ఉప్పు నీటి పరిశోధనా స్థానం, బాపట్ల.

పొటాష్ పోషకాన్ని మొక్కలు పొటాషియం రూపంలో తీసుకుంటాయి, పైరుకు పొటాషియం పోషకం తగినంత మోతాదులో అందినప్పుడు పైరు ఆరోగ్యంగా దృఢంగా ఉంటాయి. మొక్కలలో జరిగే జీవ రసాయన క్రియలకు, ఆకులలో తయారైన పిండి పదార్థం ఇతర భాగాలకు చేరేందుకు, ఎంజైముల తయారీలోనూ పొటాష్ ఎంతగానో ఉపయోగపడుతుంది. పైరుకు రోగ నిరోధక శక్తిని కలిగించి పురుగులకు, తెగుళ్ళకు త్వరగా లోనవకుండా రక్షణ నిస్తుంది, శాఖీయ భాగాలను, కాండాన్ని బలపరిచి నేలపై వాలిపోనీయదు, గింజకట్టు పూర్తిగా, బరువుగా ఉండి నాణ్యత పెరుగుతుంది. ప్రత్యేకించి పండ్లు, కూరగాయలు మొదలగు పంటలలో నాణ్యత పెరగడానికి దోహదపడుతుంది, వర్షాభావ పరిస్థితులకు, చలి వాతావరణానికి, ప్రతికూల పరిస్థితులకు పైర్లు తట్టుకుని నాణ్యమైన దిగుబడిని ఇవ్వటానికి ఉపయోగపడుతుంది. ప్రత్తి, మిరప, ఉల్లి, పసుపు, అల్లం, అరటి, వేరుశనగ, కొబ్బరి పైర్లు పొటాష్ పోషకాన్ని ఎక్కువగా తీసుకుంటాయి.

పైరులో పొటాష్ లోపించినపుడు ముదురు ఆకుల అంచులు ఆకుపచ్చని రంగు నుండి పసుపుగా మారి మాడి ఎండిపోవడం, ఆకు మొనలు గోధుమ రంగుగా మారి దిగువ భాగానికి విస్తరించడం జరుగుతుంది, పెరుగుదల మందగించి మొక్క గిడసబారుతుంది, కాండం బలంగా ఉండక సులభంగా వాలిపోయి, చీడ పీడలకు త్వరిత గతిన లోనౌతుంది, తద్వారా పంట నాణ్యత మరియు దిగుబడి తగ్గిపోతుంది. పండ్లు, కూరగాయ పంటలలో రంగు, రుచి, వాసన, రవాణలో నిల్వ ఉండే గుణం భాగా క్షీణిస్తాయి.

పైర్లకు పొటాష్ పోషకాన్ని మ్యూరేట్ ఆప్ పొటాష్ మరియు సల్ఫేట్ ఆప్ పొటాష్ వంటి సూటి ఎరువుల ద్వారా గానీ లేదా పొటాష్ ఎరువు కలిగిన కాంప్లెక్స్ ఎరువుల ద్వారా గానీ పైర్లకు అందించవచ్చు.

మ్యూరేట్ అఫ్ పొటాష్ (పొటాషియం క్లోరైడ్ ) ఎరువు పూర్తిగా నీటిలో కరుగుతుంది. ఇందులో 60 శాతం పొటాష్ మరియు 48 శాతం క్లోరైడ్ కూడా ఉంటుంది, సాధారణంగా తెల్లటి స్ఫటికాలుగా ఉండి, ముడి పదార్థం లభించిన ప్రదేశాన్ని బట్టి ఎరుపు, తెలుపు కలిపిన చిన్న పలుకులుగా ఉండవచ్చు. ఇది అన్నీ రకాల నేలలకు సాధారణ పైర్లకు వేసుకోవచ్చు అయితే ఉప్పు స్వభావం కలిగిన నేలల్లో వాడకూడదు. క్లోరైడ్ వలన నాణ్యత దెబ్బతినే పొగాకు, బంగాళాదుంప పైర్లకు మాత్రం వాడరాదు. ఈ పైర్లకు సల్ఫేట్ మూలకంతో ఉన్న పొటాష్ వాడుకోవాలి.

సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం సల్ఫేట్) లో 50 శాతం పొటాష్ తో పాటు 18 శాతం గంధకం కూడా ఉంటుంది. ఇది నీటిలో పూర్తిగా కరుగుతుంది. ఇది అన్నీ రకాల పైర్లకు వాడుకోవచ్చు కానీ మార్కెట్లో ధర కొంచెం ఎక్కువగా ఉంటుంది. నాణ్యత కోసం పొగాకు, బంగాళ దుంప, నిమ్మ, ద్రాక్ష, అరటి, మిరప పైర్లకు వాడుకోవచ్చు. భూసార పరీక్షల అనుసరించి అవసరానికి అనుగుణంగా పొటాష్ యజమాన్యం పేర్లలో చేపట్టాలి. మెట్ట పైర్లలో ఒకే సారి, మాగాణి మరియు ఆరుతడి పైర్లలో రెండు సార్లుగా సిఫారసు మోతాదును వేసుకోవాలి. పొటాష్ ను అందించే జీవన ఎరువులను విరివిగా వాడడంవలన పొటష్ పైర్లకు బాగా ఉపయోగ పడి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. మన రాష్ట్రంలో కొన్ని రకాలైన అపరాలకు కేవలం నేలలో లభ్య పొటాష్ సరిపోవటం వలన వాటికి పొటాష్ ను సిఫారసు చేయడం లేదు. పొటాష్ ధరలు ఎక్కువగా ఉండటం వలన రైతులు అవసరం మేరకు భూసార పరీక్షలననుసరించి శాస్త్రీయంగా పొటష్ యాజమాన్యం చేపడితే తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడిని పొందవచ్చు.

### మార్కెట్లో ఎక్కువగా లభ్యమవుతున్న పొటాష్ ఎరువులు :

మ్యూరేట్ అఫ్ పొటాష్ (60%), సల్ఫేట్ అఫ్ పొటాష్ (50%), 14-35-14 (14%), 19-19-19 (19%), 14-28-14 (14%), 14-00-35 (35%) మొదలైనవి.

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : 94410 15258

# మంచినీటి చేపలు పట్టుబడి మరియు రవాణా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

డా॥ బాలక్రిష్ణ, శాస్త్రవేత్త (మత్స్య శాస్త్రం), కృషి విజ్ఞాన కేంద్రం, అమదాలవలస; డా॥ ఎ. దేవీ వరప్రసాద్ రెడ్డి, శాస్త్రవేత్త (మత్స్య శాస్త్రం); కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట రామన్న గూడెం, పశ్చిమ గోదావరి, డా॥ యం. శ్యాం ప్రసాద్, శాస్త్రవేత్త (మత్స్య శాస్త్రం); కృషి విజ్ఞాన కేంద్రం, మమ్నూర్, వరంగల్ మరియు డా॥ డి. చిన్నం నాయుదు, కార్యక్రమ సమన్వయ కర్త, కృషి విజ్ఞాన కేంద్రం, ఆమదాలవలస, శ్రీకాకుళం

ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని మంచి నీటి వనరుల్లో రైతులు ఎక్కువగా మిశ్రమం పెంపక విధానంలో కార్పు రకాల చేపలు పెంపకం చేపడుతున్నారు. దేశీయ కార్పు రకాలైన బొచ్చె, రాగండి, ఎర్రమైల రకాలు, విదేశీ కార్పు రకాలైన గడ్డి చేప, బంగారు తీగ రకాలతో కలిపి పెంచడం జరుగుతుంది. ఈ విధమైన మిశ్రమ పెంపక విధానం లో పాక్షిక సాంద్ర పద్ధతిలో ఎకరాకు 3 నుండి 4 టన్నులు, పంచాయతీ మరియు కమ్యూనిటీ చెరువులో ఎకరాకు 600 నుండి 800 కేజీల వరకు ఉత్పత్తి జరుగుతున్నది. అయినప్పటికీ పట్టుబడి సమయంలో మార్కెట్‌కు తరలించే సమయంలో చేపలు నాణ్యత తగ్గడం వలన మార్కెట్లో మంచి ధరలు రాక రైతులు నష్టపోవడం జరుగుతుంది. అందువల్ల చేపలు పట్టుబడి సమయంలో, వాటిని ప్యాక్ చేసి రవాణా సమయంలో కొన్ని జాగ్రత్తలు వహించి సరైన పద్ధతిలో సకాలంలో మార్కెట్‌కు తరలించినప్పుడే ఉత్పత్తి చేసిన చేపలకు మంచి ధర పలికి లాభాలు పొందడానికి అవకాశం ఉంటుంది.

**చేపల పట్టుబడికి ముందు చేపట్టాల్సిన చర్యలు :**

రైతులు చెరువులో ఉన్న చేపల రకాలు, వాటి సైజులను బట్టి గత కొన్ని రోజులుగా మార్కెట్లో ఏ విధమైన ధరలు ఉన్నాయో తెలుసుకుంటూ ఉండాలి. ధరలు పెరిగే అవకాశం ఉంటే పెంపక కాలాన్ని కొంతకాలం వరకు పొడిగించుకోవచ్చు. అంతేకాకుండా ఏప్రిల్, మే నెలలో పంచాయతీ చెరువుల్లో, కమ్యూనిటీ చెరువుల్లో సాధారణంగా నీటి మట్టం బాగా తగ్గి పట్టుబడులు పెరుగుతాయి. కనుక పెంపక చెరువులోని చేపలకు డిమాండ్ తగ్గి మార్కెట్ ధర పడిపోయే అవకాశం ఉంటుంది. ఇలాంటి సమయాల్లో పట్టుబడిని కొంతకాలం పాటు వాయిదా వేసుకోవాలి.

పట్టుబడికి వారం రోజుల ముందు చెరువు అడుగు







భాగంలోని నీటిని తీసి కొత్త నీటితో నింపుకోవడం వల్ల సమయానికి నాణ్యంగా ఉంటాయి. పట్టుబడికి ఒకరోజు ముందు మేత వేయడం నిలిపివేయాలి. ఈ విధంగా చేయడం వల్ల పట్టుబడి

సమయంలో చేపలు ఆరోగ్యంగా ఉండి రవాణా సమయంలో నాణ్యత కోల్పోకుండా ఉంటుంది. చెరువు సైజు, చేపల మొత్తం బరువు (బయోమాస్) ను బట్టి చేపలు పట్టే వారికి చెప్పి, వలలు, ఐస్ వంటి వాటిని ఏర్పాటు చేసుకోవాలి. పట్టుబడి చేసే సమయంలో చేపల బరువును ముందుగా అంచనా వేసి రెట్టింపు మోతాదులో ఐస్ పట్టుబడి సమయానికి వచ్చేలా ఏర్పాటు చేసుకోవాలి.

**చేపల పట్టుబడి చేసే సమయంలో :**

చేపలు పట్టుబడి చల్లని వాతావరణంలో చేసుకుంటే చేపలు తొందరగా పాడవకుండా ఉంటాయి. సాధారణంగా ఉదయం పూట 9 గంటల లోపు పూర్తి అయ్యేలా ఏర్పాటు చేసుకోవాలి. చెరువులోని నీటి పరిమాణాన్ని బట్టి తెల్లవారుజాము కల్లా మూడింట రెండు వంతుల నీరు తగ్గే విధంగా కాలువల ద్వారా నీటిని తీసివేయాలి. నీటిమట్టం తగ్గిన తరువాత లాగుడు వలలతో చెరువు లోతు భాగం నుండి వలను చేపల పై ఎక్కువ ఒత్తిడి లేకుండా పట్టుబడి చేసుకోవాలి.

**పట్టుబడి చేసిన తరువాత :**

పట్టుబడి చేసిన చేపలు శ్వాసక్రియ ఆగిపోయి చనిపోయిన వెంటనే వాతావరణంలోని ఉష్ణోగ్రత ఆధారంగా సూక్ష్మజీవుల, జీవ రసాయన చర్యలు ప్రారంభమవుతాయి. అందువల్ల పట్టుబడి చేసిన చేపలను చల్లని నీటితో కడిగి ప్లాస్టిక్ సంచుల్లో గాని వెదురు బుట్టలు ప్యాకింగ్ చేసే ప్రదేశానికి తీసుకెళ్లాలి. వలను రెండు మూడు సార్లు లాగడం వలన చెరువు అంతా బురదగా మారి చేపలపై బురద, రక్తపు మరకలు, జిగురు ఏర్పడడం జరుగుతుంది. అందువల్ల చల్లని మంచి నీటితో కడగకపోతే చేపలు త్వరగా చెడిపోయే అవకాశం ఉంటుంది.

ఈ విధంగా పట్టుబడి చేసిన చేపలను చెరువునకు వీలైనంత దగ్గరగా నీడ ఉండే ప్రాంతంలో గ్రేడింగ్ చేసి తూకం వేసి ప్యాకింగ్ కు ఏర్పాటు చేసుకోవాలి. అన్ని సైజుల చేపలను ఒకే దగ్గర ఉంచితే సరైన ధర లభించదు. చేపల రకాలు, సైజులను బట్టి గ్రేడింగ్ చేసుకుని మార్కెట్ చేసుకుంటే సరైన ధర లభిస్తుంది. గ్రేడింగ్ చేసేప్పుడు గాయపడిన, చెడిపోయిన, వ్యాధిగ్రస్తమైన చేపలను వేరుగా ప్యాకింగ్ చేసుకోవాలి. గ్రేడింగ్ మరియు తూకం కోసం చేపలు బయట వేయాల్సి వస్తే చదునుగా ఉండే నేలపై ప్లాస్టిక్ పరదాలను గాని, టార్పాలిన్ షీట్లను గాని పరచి మట్టి, బురద అంటకుండా తొందరగా ప్యాకింగ్ చేసుకోవాలి.

తూకం వేసిన చేపలను ప్లాస్టిక్ పెట్టెల్లో గాని, థర్మకోల్ పెట్టెలలో గాని ఐస్ తో కలిపి ప్యాకింగ్ చేసుకోవాలి. దూర ప్రాంతాలకు రవాణా చేసేటప్పుడు చేపలు తాజా స్థితిలో ఉంచడానికి ఐస్ ప్రధాన పాత్ర వహిస్తుంది. ప్యాకింగ్ చేసే సమయంలో పెట్టెలో ముందుగా ఒక లేయర్ ఐస్ వేసి తర్వాత ఒక పొర చేపలు వేసి తరువాత పొరను ఐస్ తో కప్పాలి. ఈ విధంగా చేయడం వలన ప్యాక్ చేసిన అన్ని చేపలకు చల్లదనం సమానంగా ఉండి, రవాణా సమయంలో చేపలు పాడవకుండా ఉంటాయి.

**లైవ్ ఫిష్ మార్కెట్ విధానం :**

ఈ మధ్య కాలంలో వినియోగదారుల్లో లైఫ్ ఫిష్ మార్కెట్ పై మంచి అవగాహన పెరిగింది కాబట్టి పట్టుబడి చేసిన చేపలలో కొంత భాగాన్ని లైవ్ ఫిష్ మార్కెట్ కు అందిస్తే మంచి ధరలు పొందే అవకాశం ఉంది. లైవ్ ఫిష్ రవాణా చేసే వాహనంలో లేదా టాంకులలో ముందుగా శుభ్రమైన నీటిని నింపుకుని అవసరమైన ఆక్సిజన్ అందించడానికి ఆక్సిజన్ సిలిండర్ లేదా చేపల రవాణాకు వాడే నీటిని తిరగ తోడే విధంగా పంపుసెట్ల ను ఏర్పాటు చేసుకుని సిద్ధంగా ఉంచుకోవాలి. పట్టుబడి చేసిన చేపల జీవక్రియ రేటు ఎక్కువగా ఉండి ఆక్సిజన్ అవసరం ఎక్కువగా ఉంటుంది అందువల్ల రవాణా చేసే దూరాన్ని బట్టి టాంకులలో గాని, వ్యాన్లో గాని వేసే చేపల మొత్తం బరువును నిర్ణయించుకోవాలి. లైవ్ ఫిష్ మార్కెట్ అందించే చేపల విషయంలో పట్టుబడి చేసిన చేపలను కొంత సమయం పాటు చెరువులో హపాలలో గాని వలలో గాని ఉంచేట్టు చేయాలి ఈ విధంగా చేయడం వల్ల చేప ప్రేగుల్లో ఉన్న ఆహార పదార్థం మొత్తం బయటికి వెళ్లడం ద్వారా చేపల రవాణా సమయంలో నీరు తొందరగా పాడవకుండా ఉంటుంది. చేపలను వీలైనంత తొందరగా రవాణా చేసే వాహనం వద్దకు తీసుకువచ్చి వాహనం లో నీటిలో వేసే విధంగా ఏర్పాటు చేసుకోవాలి.

ఈ విధంగా రైతులు మార్కెట్ లో చేపల ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పట్టుబడి చేసేప్పుడు, గ్రేడింగ్, ప్యాకింగ్, రవాణా సమయంలో జాగ్రత్తలు పాటించినట్లయితే చేపలలో నాణ్యత తగ్గకుండా మార్కెట్లో మంచి గిట్టుబాటు ధరలకు అమ్ముకొని లాభాలను ఆర్జించవచ్చు.

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : 94407 92616

# పిల్లలలో ప్రవర్తన సమస్యలు

డా॥ బిల్కిస్, ఆచార్యులు (గృహ విజ్ఞాన శాస్త్రం); సామాజిక విజ్ఞాన కళాశాల, లాం.






**పి**ల్లల ప్రవర్తన సాంఘీక మరియు కుటుంబ ఆచార వ్యవహారాలకు భిన్నంగా ఉన్నప్పుడు, వారి మనస్తత్వాలు వారు నివశించే పరిసరాలతో సమన్వయం కాలేనప్పుడు, అనేక సమస్యలు తలెత్తుతాయి. వీటినే “ప్రవర్తనా సమస్యలు” అంటారు.

### పిల్లలలో సాధారణంగా ఎదురయ్యే ప్రవర్తనా సమస్యలు :

- వ్రేళ్ళు చీకడం
- గోళ్ళు కొరకడం
- మట్టి, బొగ్గు, సుద్ద మొదలైనవి తినడం
- మొండి చేయడం
- దౌర్జన్యంగా ప్రవర్తించడం
- నిద్ర సరిగా పోకపోవడం
- అన్నం తినేటప్పుడు పేచీలు పెట్టడం
- రాత్రి పూట నిద్రలో పరుపుపై మూత్రం చేయడం
- మలమూత్ర విసర్జన సరిగ్గా చేయకపోవడం
- మాటలలో దోషాలు ఏర్పడడం
- ఇతర సమస్యలు

### వ్రేళ్ళు చీకడం :

- కొంత మంది పిల్లలు పుట్టిన మొదటి రోజు నుండే నోట్లో వేలు వేసుకొని చీకడం వలన సంతృప్తి చెంది నిద్రపోవడం అలవాటు చేసుకుంటారు.
- పాలు సరిగ్గా సరిపోనపుడు, తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయత లోపించినపుడు, వ్రేళ్ళు చీకడం అనే అలవాటు ఎక్కువగా కన్పిస్తుంది.
- కొంత మంది పిల్లలు 4, 5 నెలలకు కూడా వ్రేళ్ళు చీకుతూనే ఉంటారు. అటువంటప్పుడు,

పిల్లలను కోపగించుకోక వారి చేతులకు ఆట వస్తువుల నివ్వడం, వారికిష్టమైన పనిని కల్పించడం ద్వారా, మెల్లగా ఈ అలవాటును మాన్పించాలి.

### గోళ్ళు కొరకడం :

- పిల్లలు బయపడినప్పుడు లేదా ఒత్తిడికి లోనయినప్పుడు ఈ అలవాటు కనిపిస్తుంది.

### మట్టి, బొగ్గు, సుద్ద మొదలైనవి తినడం :

- అందుబాటులో ఉన్న మట్టి, బొగ్గు, సున్నం మొదలగునవి తినడం మొదలు పెడతారు. కనుక వీటిని అందుబాటులో ఉంచరాదు. ఈ అలవాటు మాననపుడు, డాక్టరును సంప్రదించాలి.

### మొండి చేయడం :

- పిల్లలు, తాము కోరిన వస్తువులు లేదా బొమ్మలు పొందలేనప్పుడు ఎక్కువ మారం చేస్తుంటారు. అలాంటప్పుడు

పిల్లలను కొట్టడం, తిట్టడం చేయకుండా, మంచి మాటలతో బుజ్జగించి, వారి మనస్సును ఇతర ఆహ్లాదకరమైన వాటి వైపు మరల్చాలి.

### దౌర్జన్యంగా ప్రవర్తించడం :

- పెద్ద వాళ్ళు దృష్టిని తమ వైపు మరల్చుకోడానికి దౌర్జన్యాన్ని ప్రకటిస్తారు. కొన్ని సార్లు మనోవైకల్యం వలన కూడా దౌర్జన్యంగా ప్రవర్తిస్తారు.
- సామాన్యంగా అధికారం కలిగి, దౌర్జన్యంగా ప్రవర్తించే పెద్ద వారి పెంపకంలో పెరిగే పిల్లలలో, దౌర్జన్య ప్రవర్తన ఎక్కువగా కనిపిస్తుంది. కనుక పిల్లల ముందు, సాధ్యమైనంత వరకు పెద్దలు ప్రేమగా సౌమ్యంగా ప్రవర్తించాలి.

### నిద్ర సరిగ్గా పోకపోవడం :

- పిల్లలు ఎక్కువ సేపు, నిద్రపోతారు. కాని కొంతమంది పిల్లలు రాత్రి సరిగా నిద్ర పోక, పగలు విశ్రాంతి తీసుకొక, తల్లిని విసిగిస్తుంటారు. అటువంటప్పుడు తల్లిదండ్రులు, కారణం తెల్సుకొని, బిడ్డను నిద్ర పుచ్చడానికి ప్రయత్నించాలి.
- పిల్లలు భయం వలన సరిగ్గా నిద్రపోరు, అటువంటప్పుడు మంచి కథలు, పాటలు, మంచి మాటలు చెప్పి వారి భయాన్ని పోగొట్టాలి.

### అన్నం తినేటప్పుడు పేచీలు పెట్టడం :

- కొంత మంది పిల్లలు అన్నం తినకుండా ఉంటారు. తల్లిదండ్రులు బలవంతంగా తినిపిస్తే వాంతి చేసుకుంటారు.
- మానసికంగా బాధపడుతున్నప్పుడు, ఇలాంటి అలవాటు ఎక్కువగా కనిపిస్తుంది. కనుక తల్లిదండ్రులు, బిడ్డలను అర్థం చేసుకొని వారిని ప్రేమతో, ఆప్యాయతతో పెంచాలి.

### రాత్రి పూట నిద్రలో పరుపుపై మూత్రం చేయడం :

- పిల్లలు భయపడినప్పుడ, ఏదైనా భయంకరమైన సినిమా లేదా సంఘటన వలన లేదా నరాల బలహీనత వలన, ఈ సమస్య పిల్లలలో కనిపిస్తుంది.

### మలమూత్ర విసర్జన సరిగా చేయకపోవడం :

- మానసిక ఆందోళన వలన కాని, భయం వలన కాని కొంత మంది పిల్లలు మలమూత్ర విసర్జన సరిగా చేయరు. దీని వలన పిల్లలలో మలబద్ధకం, విరేచనాలు మొదలగు సమస్యలు కనిపిస్తాయి. కనుక తల్లిదండ్రులు పిల్లలపై ప్రేమ, ఆప్యాయత చూపించాలి.

### మాటలలో దోషాలు ఏర్పడడం :

- బిడ్డకు – తల్లిదండ్రులకు మధ్య సంబంధ బాంధవ్యాలు సంతోషకరంగా లేనప్పుడు, నరాల ఉద్రిక్తత ఏర్పడి, మాటల్లో దోషాలు కనిపిస్తాయి. పిల్లలను దగ్గరకు తీసుకుని నిదానంగా మాటలు నేర్పించాలి.

### ఇతర సమస్యలు :

గోర్లు కొరకడం, హస్త ప్రయోగం మొదలగు అలవాట్లు నరాల బలహీనత వలన, తప్పు చేసామన్న భావన కలిగినపుడు పిల్లల్లో కనిపిస్తాయి. తల్లిదండ్రులు పిల్లలలో ఇటువంటి చేష్టలు అలవాటుగా మారకుండా చూడాలి. వారికి తగిన ప్రేమ, ఆప్యాయత, భద్రత కలుగ చేయాలి. అవసరమైతే డాక్టరును సంప్రదించాలి.

ఈ సమస్యలే కాకుండా అబద్ధాలు చెప్పడం, దొంగతనం చేయడం, కోపంతో వస్తువులు విరగ గొట్టడం, పాడు చేయడం, ఇతరుల మీదికి వస్తువులు విసిరివేయడం మొదలగు ప్రవర్తనా సమస్యలు కూడా పిల్లలలో కనిపిస్తాయి.

### నివారణోపాయాలు :

- తల్లిదండ్రులు, పిల్లలను ప్రతి విషయానికి దండించకూడదు. పిల్లలపై ప్రేమాభిమానాలు చూపించి, ఎక్కువ సమయం వారితో గడపాలి.
- తల్లిదండ్రులు, పిల్లలకు వారి తప్పులను, ఓర్పుతో అర్థమయ్యేలా చెప్పాలి.
- పిల్లలను ఆప్యాయంగా చూస్తూ, తప్పు చేస్తే, అసమ్మతి తెలియ జేయాలి.
- పిల్లలు సరిగ్గా ప్రవర్తించనప్పుడు తల్లిదండ్రులు, వారితో కొద్ది సేపు మాట్లాడకుండా ఉండడం, వారికిష్టమైనవి ఇవ్వకపోవడం చేయాలి.
- వ్రేళ్ళు చీకే అలవాటును మాన్పించడానికి వాతలు పెట్టడం, చేదు మందులు పూయడం చేయకూడదు.
- మట్టి, బొగ్గు తినే పిల్లలలో కాల్షియం లోపిస్తుంది. కాబట్టి వీరిని డాక్టరుకు చూపించాలి.
- ఏడవడం, విరగగొట్టడం మరియు మొండి తనంగా ఉండే పిల్లలను, కొట్టకుండా మంచిగా మాట్లాడుతూ వారి మనస్సును ఇతర పనులు, ఆటలపై మరల్చాలి.

మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : 89190 89155

## ఆంగ్రూ మరియు విఐటి-ఏపి యూనివర్శిటి అవగాహన ఒప్పంద కార్యక్రమం

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం గుంటూరు లోని పాలక వర్గ సమావేశ మందిరంలో తేది 27.04.2022 న విశ్వవిద్యాలయ గౌరవ ఉపకులపతి డా॥ ఏ. విష్ణువర్ధన రెడ్డి గారు మరియు విఐటి-ఏపి యూనివర్శిటి, అమరావతి గౌరవ ఉపకులపతి డా॥ ఎస్.వి. కోట రెడ్డి గారు అవగాహన ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా॥ టి. గిరిధర కృష్ణ, వ్యవసాయ ఇంజనీరింగ్ మరియు సాంకేతికత పీఠాధిపతి మరియు వ్యయ నియంత్రణ అధికారి డా॥ కె. ఎల్లా రెడ్డి, వ్యవసాయ పీఠాధిపతి డా॥ ఏ. ప్రతాప్ కుమార్ రెడ్డి, విద్యార్థి కార్యకలాపాల పీఠాధిపతి డా॥ యం. మార్టిన్ లూథర్, ఉన్నత విద్యా పీఠాధిపతి డా॥ జి. రామారావు, గృహ విజ్ఞాన పీఠాధిపతి డా॥ టి. నీరజ మరియు విఐటి-ఏపి యూనివర్శిటి, డీన్ డా॥ ఎస్.వి. సుధా మరియు ఇతర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి మొక్కల ప్రజనన శాస్త్రం పరిశోధనా కార్యక్రమాల సమీక్షా సమావేశం

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం లోని ఆడిటోరియంలో తేది 09.05.2022 నుండి 13.05.2022 వరకు వ్యవసాయ శాస్త్రంలోని మొక్కల ప్రజనన శాస్త్రం, జీవ సాంకేతిక శాస్త్రం మరియు విత్తన శాస్త్రం విభాగాలపై పరిశోధనా కార్యక్రమాల సమీక్షా సమావేశం జరిగింది.

ప్రతి విభాగంలో గత సంవత్సరం చేపట్టిన పరిశోధనా ఫలితాలు మరియు 202-23 సంవత్సరానికి చేపట్టబోయే పరిశోధనా అంశాలపై కూలంకషంగా చర్చించడం జరిగింది. పరిశోధనా సంచాలకులు డా॥ ఎల్. ప్రశాంతి గారి అధ్యక్షతన జరిగిన పరిశోధనా కార్యక్రమాల సమీక్షకు విశ్వవిద్యాలయ ఉపకులపతి డా॥ ఏ. విష్ణువర్ధన రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొని, రాష్ట్ర మరియు రైతులు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తగిన పరిశోధనలు చేపట్టడానికి సూచనలు అందించారు. పరిశోధనా కార్యక్రమాలతో పాటు వ్యవసాయ కళాశాల, బాపట్ల మరియు ఎస్.వి. వ్యవసాయ కళాశాల, తిరుపతి వారు అనుసరించవలసిన ఉన్నత విద్యా పరిశోధనా అంశాల కార్యాచరణ ప్రణాళికపై కూడా చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ విభాగాలలో నిష్ణాతులైన విశ్రాంత శాస్త్రవేత్తలు డా॥ పి. రాఘవ రెడ్డి, డా॥ ఎల్.వి. సుబ్బారావు, డా॥ టి. సత్యవతి, డా॥ ఎ. సత్యనారాయణ, డా॥ వి. చెంగా రెడ్డి, డా॥ దినేశ్ కుమార్ మరియు డా॥ ఈశ్వర రామి రెడ్డి గారు పాల్గొని చేపట్టబోయే పరిశోధనా అంశాలపై సూచనలు చేసారు. ఈ సమావేశంలో ఆర్.వి.ఆర్.ఎస్., లాం, ఏ.డి.ఆర్., డా॥ పి. రత్నప్రసాద్; విశ్వవిద్యాలయ మొక్కల ప్రజనన విభాగ అధిపతి డా॥ ఆర్.పి. వాసంతి; విత్తన సంచాలకులు డా॥ ఎ. సుబ్బరామి రెడ్డి మరియు ఇతర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## ఆంగ్రూ టేన్నెస్సీ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మధ్య పరస్పర సహకారంకు అవకాశాలపై సమావేశం

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం, గుంటూరు లోని పాలక వర్గ సమావేశ మందిరంలో తేది 16.05.2022 న విశ్వవిద్యాలయ గౌరవ ఉపకులపతి డా॥ ఏ. విష్ణువర్ధన రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు టేన్నెస్సీ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల నడుమ స్నాతకోత్సవ మరియు ఉన్నత విద్యా నభ్యసించగోరు విద్యార్థుల మరియు అధ్యాపకులు పరస్పర మార్పిడికి గల అవకాశాలపై ఏర్పాటు చేయబడ్డ సమావేశంలో ముఖ్య అతిథిగా అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని టేన్నెస్సీ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పీఠాధిపతి , పరిశోధనా సంచాలకులు మరియు విస్తరణ పరిపాలనాధికారి మరియు ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి డా॥ కె. చంద్రా రెడ్డి గారు విచ్చేసి పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వ్యవసాయ పీఠాధిపతి డా॥ ఏ. ప్రతాప్ కుమార్ రెడ్డి, వ్యవసాయ యంత్ర మరియు సాంకేతికత విద్యా పీఠాధిపతి మరియు వ్యయ నియంత్రణాధికారి డా॥ కె. ఎల్లా రెడ్డి, గృహ విజ్ఞాన పీఠాధిపతి డా॥ సి.హెచ్. చిరంజీవి, ఉన్నత విద్యా పీఠాధిపతి డా॥ జి. రామారావు, విద్యార్థి కార్యకలాపాల పీఠాధిపతి డా॥ మార్టిన్ లూథర్, పరీక్షల నియంత్రణాధికారి డా॥ పి. సుధాకర్, విస్తరణ సంచాలకులు డా॥ పి. రాంబాబు, వ్యవసాయ సమాచార అధికారి (ఎఫ్.ఎ.సి.) డా॥ ఎ. లలిత మరియు ఇతర సాంకేతిక అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలు - శాస్త్రవేత్తల సలహాలు

డా॥ ఏ. మనోజ్, శాస్త్రవేత్త (విస్తరణ)
వ్యవసాయ సమాచార మరియు ప్రసార కేంద్రం, గుంటూరు – 522 034

**లక్ష్మణ, నాగాయలంక, కృష్ణా జిల్లా.**

**ప్ర. వరిలో ఖరీఫ్ కాలానికి అధిక దిగుబడినిచ్చే రకాలను తెలియ జేయండి ?**

**జ.** యం.టి.యు. 1190, యం.టి.యు. 1212, యం.టి.యు. 1224, యం.టి.యు. 1262, యం.టి.యు. 1280, యం.టి.యు.1281, ఎన్.ఎల్.ఆర్. 34449, ఎన్.ఎల్.ఆర్. 4001, బి.పి.టి. 2270, బి.పి.టి. 2595, బి.పి.టి. 2782 వంటి రకాలను వేసుకోవచ్చు.

**చిరంజీవి, మెరకమాడిదాం, విజయనగరం జిల్లా.**

**ప్ర. కందిలో చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడినిచ్చే రకాలను వివరించండి ?**

**జ.** కందిలో ఎల్.ఆర్.జి. 52, ఎల్.ఆర్.జి. 105, ఎల్.ఆర్.జి. 133, ఐ.సి.పి. 8863, ఐ.సి.పి.ఎల్. 87119, ఐ.సి.పి.ఎల్. 332, ఐ.సి.పి.ఎల్. 85063, ఎల్.ఆర్.జి. 41 వంటి రకాలు వేసుకోవచ్చు.

**ప్రసాద్, కొల్లిపర, గుంటూరు జిల్లా.**

**ప్ర. ధాన్యాన్ని పాత గోతాలలో నిల్వ చేయెచ్చా తెలియచేయండి?**

**జ.** ధాన్యం నిల్వకు వీలైనంతవరకు కొత్త సంచులను లేదా కొత్త గోతాలను ఉపయోగించాలి. పాత గోతాలను వాడినప్పుడు మలాథియాన్ 10 మి.లీ. లీటరు నీటికి కలిపి వాటిపై పిచికారి చేసి నీడలో ఆరబెట్టి వాడుకోవాలి. ఎరువుల సంచులలో నిల్వ ఉంచరాదు. తేమ శాతం 13 శాతానికి వచ్చే వరకు విత్తనాన్ని బాగా ఎండబెట్టిన తర్వాత ధాన్యం నిల్వ చేసుకోవాలి.

**బాబు, దాచేపల్లి, పల్నాడు జిల్లా.**

**ప్ర. మొక్కజొన్నకి అంతర పంటలు, పంట మార్పిడి పంటలు వివరించండి ?**

**జ.** రెండు మొక్కజొన్న సాళ్ళ మధ్య ఒక సాలు కంది లేదా ఆరు సాళ్ళ వేరుశనగను లేదా ఏడు సాళ్ళ పెసర / మినుము / బొబ్బర్లు / సోయాచిక్కుడు వంటి పంటలను వేసుకోవచ్చు. మొక్కజొన్న పంటకు పంట మార్పిడిగా పప్పు జాతికి చెందిన పంటలు ముఖ్యంగా వేరుశనగను విత్తుకోవడం వలన తదుపరి కాలంలో విత్తే మొక్కజొన్నకు భూమిలో స్థిరీకరించిన నత్రజని లభ్యమై రసాయనిక ఎరువుల వాడకంను కొంత వరకు తగ్గించవచ్చు.

**రాజేంద్ర ప్రసాద్, బాపట్ల, బాపట్ల జిల్లా.**

**ప్ర. మినుములో పల్లాకు తెగులును తట్టుకునే రకాలను తెలియ జేయండి ?**

**జ.** మినుములో జి.బి.జి. 1, టి.బి.జి. 104, పి.యు. 31, పల్లాకు తెగులును పూర్తిగా తట్టుకొంటాయి. ఎల్.బి.జి. 752, ఎల్.బి.జి. 787 వంటి రకాలు పల్లాకు తెగులును కొంత వరకు తట్టుకొంటాయి.

**నిరంజన్, మక్కువ, మన్యం జిల్లా.**

**ప్ర. వేరుశనగలో వేరుకుళ్ళు రాకుండ ఎటువంటి యాజమాన్య చర్యలు చేపట్టాలో తెలియజేయండి ?**

**జ.** తెగులు సోకిన పొలం నుండి విత్తనాలను సేకరించకూడదు. కిలో విత్తనానికి 2 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ 4 మి.లీ. నీళ్ళ మిశ్రమంతో విత్తనశుద్ధి చేయాలి. ట్రైకోడెర్మా విరిడి పార్ములేషన్ (2 కిలోలు), పశువుల ఎరువు (90 కిలోలు) మరియు వేప పిండి (10 కిలోలు) ని కలిపిన మిశ్రమాన్ని 15 రోజుల వరకు నీడలో ఉంచిన తర్వాత విత్తనం చల్లే ముందు పొలంలో వేసుకోవాలి. పంట సమయంలో తెగులు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. తెగులు ఉధృతంగా ఆశిస్తే పంట మార్పిడి తప్పనిసరిగా చేయాలి.

**ప్రభుదాస్, ఇర్లాపాడు, నాదెండ్ల, పల్నాడు జిల్లా.**

**ప్ర. మిరపలో అధిక దిగుబడినిచ్చే రకాలను వివరించండి?**

**జ.** మిరపలో అధిక దిగుబడి ఇచ్చే రకాలలో ముఖ్యంగా ఎల్.సి.ఎ. 625, ఎల్.సి.ఎ. 334, ఎల్.సి.ఎ. 353, ఎల్.సి.ఎ. 620, ఎల్.సి.హెచ్. 111 వంటివి వేసుకోవచ్చు.

**వెంకటరావు, కొత్తవలస, అనకాపల్లి జిల్లా.**

**ప్ర. చెఱకు పంటలో చెదలు యాజమాన్యం తెలియజేయండి ?**

**జ.** చెఱకు పంటలో చెదలు నిర్మూలనకు పంటను దగ్గరగా ఉన్న పుట్టలను త్రవ్వి రాణి ఈగను చంపాలి. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. ను 180 లీటర్ల నీటిలో కలిపి మొక్క మొదళ్ళ దగ్గర వేయాలి లేదా క్లోరిపైరిఫాస్ 20 ఇ.సి. 5 మి.లీ. లీటరు నీటికి కలిపి గెడలు తడిచేటట్లు చెఱకు గెడలపై పిచికారి చేయడంతో పాటు మొక్క మొదళ్ళు దగ్గర కూడా మందు నీరు పోయాలి.

# ప్రత్తిలో గులాబి రంగు పురుగును నివారించి అధిక దిగుబడులు, ఆదాయం సాధించిన శ్రీ. బసవరాజు యొక్క విజయగాధ

డా॥ ఎన్.రమేశ్ నాయక్, శాస్త్రవేత్త (కీటక శాస్త్రం); డా॥ జి. ప్రసాద్ బాబు, శాస్త్రవేత్త (విస్తరణ శాస్త్రం); డా॥ కె. లక్ష్మణ్, శాస్త్రవేత్త (సేద్య శాస్త్రం); డా॥ యం. మహాదేవయ్య, శాస్త్రవేత్త (వ్యవసాయ వాతావరణ శాస్త్రం) మరియు డా॥ టి. శ్రీనివాస్, కార్యక్రమ సమన్వయకర్త, కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి, కర్నూలు.



కర్నూలు జిల్లాలో ప్రత్తి ప్రధానమైన వాణిజ్య పంట. ఈ పంటను దాదాపు 2,50,000 హెక్టార్లలో సాగుచేయడం జరుగుతుంది. అందులో దాదాపు 80 శాతం మెట్ట వ్యవసాయం క్రింద ఉంది. ఈ పంటను నల్లరేగడి మరియు ఎర్ర నేలల్లో సాగు చేయడం జరుగుతూ ఉంది. బి.టి. ప్రత్తిని మనదేశంలో 2002 వ సంవత్సరంలో ప్రవేశపెట్టడం జరిగింది. అప్పటినుండి కాయతొలిచే పురుగుల సమస్య బాగా తగ్గడం జరిగింది. కానీ 2015 వ సంవత్సరం నుండి ప్రత్తి సాగు చేస్తున్న దాదాపు అన్ని రాష్ట్రాలలో గులాబీరంగు పురుగు ఉధృతి పెరగడం జరిగింది. దీని నివారణకు రైతులు అధిక మొత్తంలో రసాయన మందులపై ఆధారపడినందు వలన పెట్టుబడి వ్యయం పెరగడం, దిగుబడులు తగ్గడం వంటివి గమనించడం జరిగింది. దీనికి పరిష్కార మార్గంగా కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి శాస్త్రవేత్తలు లింగాకర్షక బుట్టల వినియోగం మరియు సిఫారసు చేసిన మందుల పిచికారి పై రైతులకు అవగాహన కల్పించడం మరియు రైతుల పొలాల్లో ప్రదర్శనా క్షేత్రాలను నిర్వహించడం జరుగుతూ ఉంది.

అందులో భాగంగా 2021-22 వ సంవత్సరంలో చెన్నాపురం అనే దత్తత గ్రామంలో శ్రీ. బసవరాజు (సెల్ నెం. 97047 43681) రైతు పొలంలో గులాబి రంగు పురుగు నివారణకు, కొత్తగా విడుదలైన స్ప్లాట్ (SPLAT) జెల్ మరియు లింగాకర్షక బుట్టలను అమర్చి ప్రదర్శనా క్షేత్రాన్ని నిర్వహించడం జరిగింది.

### ఈ జెల్ వాడే విధానం :

ఈ జెల్ ను విత్తిన 30, 60, 90 రోజులకు ఒకసారి ఒక ఎకరంలో 300 నుండి 500 మొక్కలకు పెట్టాలి. ప్రతి మొక్కకు మొక్క పైభాగం నుంచి ఒక అడుగు క్రింద ప్రధాన కాండం మరియు కొమ్మ మధ్యలో బఠాణి గింజంత పరిమాణంలో వరుస వదిలి వరుసలో పెట్టుకుంటే సరిపోతుంది. దీని ద్వారా గులాబీరంగు మగరెక్కల పురుగులు ఈ జెల్ చుట్టూనే తిరుగుతూ జీవిత కాలాన్ని ముగించుకోవడం వల్ల అవి ఆడ రెక్కల పురుగులతో సంపర్కాన్ని తగ్గించినందున వాటి సంతతిని నివారించవచ్చు. ఈ ప్రదర్శనా క్షేత్రాన్ని నీటి వసతి క్రింద మరియు

వర్షాధారంగా సాగు చేస్తున్న ప్రత్తి పంటల్లో పరిక్షించడం జరిగింది. దీని ద్వారా దాదాపు 92 శాతం గులాబీరంగు పురుగును నివారించుకొని నీటి వసతి క్రింద ఎకరాకు 20.12 క్వింటాళ్ళు, వర్షాధారంగా 5.16 క్వింటాళ్ళు దిగుబడి తీసుకొని రూ. 1,18,430/- నీటి వసతి క్రింద మరియు రూ. 15,920/- వర్షాధారం క్రింద, నికర ఆదాయం సాధించడం జరిగింది.

**ఆదాయ వ్యయ వివరాలు :**

**ఖర్చులు : (ఎకరాకు)**

| | నీటి వసతి క్రింద (రూ.) | వర్షాధారంగా (రూ.) |
|---|---|---|
| దుక్కి చేయుటకు | 3,000/- | 3,000/- |
| విత్తనం మరియు విత్తడానికి | 3,600/- | 3,600/- |
| కలుపు తీతలకు | 3,000/- | 3,000/- |
| ఎరువులకు | 3,340/- | 1,640/- |
| పురుగు మందులకు | 17,650/- | 8,500/- |
| స్ప్లాట్ (SPLAT) జెల్ + బుట్టలకు | 6,000/- | 1,500/- |
| ప్రత్తి తీతలకు | 12,500/- | 5,000/- |
| రవాణా | 1500/- | 700/- |
| ఇతర ఖర్చులకు | 2000/- | 1000/- |
| **మొత్తం ఖర్చులు** | **52,590/-** | **27,940/-** |

**రాబడి (ఎకరాకు) :**

| | నీటి వసతి క్రింద (రూ.) | వర్షాధారంగా (రూ.) |
|---|---|---|
| దిగుబడి (క్వింటాళ్ళు) | 20.12 | 5.16 |
| ధర (రూ. / క్వి.) | 8,500/- | 8,500/- |
| **మొత్తం రాబడి (రూ.)** | **1,71,020/-** | **43,860/-** |

**నికర ఆదాయం (ఎకరాకు) :**

| | నీటి వసతి క్రింద (రూ.) | వర్షాధారంగా (రూ.) |
|---|---|---|
| ఖర్చులు | 52,590/- | 27,940/- |
| రాబడి | 1,71,020/- | 43,860/- |
| **నికర ఆదాయం (రూ.)** | **1,18,430/-** | **15,920/-** |

కె.వి.కె. వారు అందించిన సాంకేతిక పరిజ్ఞానంతో రైతు సంతృప్తి చెందడమే కాకుండా ఇతర రైతులకు తెలియచేసి వారు కూడా అవలంబించే విధంగా ప్రోత్సహించడం జరిగింది.


మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన
ఫోన్ నెం : **70327 32773**

## రైతు సేవలో వివిధ ఆధునిక యాప్‌లు


**అంగ్రూ అగ్రి, కృషి విజ్ఞాన్, ఆంగ్రూ చెరకు సాగు, వ్యవసాయ వాతావరణ సూచనలు, పశుపోషణ్, ఫర్టిలైజర్ కాలిక్యులేటర్, ఆర్.బి.కె. ఛానల్**

ఈ యాప్‌లు వినియోగించుటకు స్మార్ట్ ఫోన్ కలిగిన వారు గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్ లోడ్ చేసుకోవచ్చు

## ఆదోని మార్కెట్లో ప్రతినెల వారి విక్రయాలు మరియు ధరల విశ్లేషణ (2021-22)




| | మే-2021 | జూన్ -2021 | జులై-2021 | ఆగష్టు-2021 | సెప్టెంబర్-2021 | అక్టోబర్-2021 | నవంబర్-2021 | డిసెంబర్-2021 | జనవరి-2022 | ఫిబ్రవరి-2022 | మార్చి-2022 | ఏప్రిల్ -2022 | మే-2022 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రత్తి విక్రయాలు | 3067 | 2829 | 1487 | 2558 | 67459 | 149231 | 111144 | 112410 | 85562 | 25457 | 16498 | 16118 | 1623 |




| | మే-2021 | జూన్ -2021 | జులై-2021 | ఆగష్టు-2021 | సెప్టెంబర్-2021 | అక్టోబర్-2021 | నవంబర్-2021 | డిసెంబర్-2021 | జనవరి-2022 | ఫిబ్రవరి-2022 | మార్చి-2022 | ఏప్రిల్ -2022 | మే-2022 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| సగటు కనిష్ఠ ధర | 4826 | 4825 | 4969 | 5810 | 4738 | 5898 | 5516 | 5760 | 6319 | 6357 | 6169 | 6600 | 8129 |
| సగటు గరిష్ఠ ధర | 6736 | 7403 | 7398 | 8076 | 7921 | 8398 | 8320 | 8695 | 10173 | 10564 | 10797 | 12394 | 12832 |
| సగటు మోడల్ ధర | 6141 | 6561 | 7045 | 7778 | 7388 | 7912 | 7817 | 7807 | 8725 | 9163 | 9052 | 9876 | 11497 |

**గమనిక :** పైన తెలిపిన సమాచారము కర్నూ జిల్లాలోని ఆదోని మార్కెట్ (AMC) నుండి సేకరించబడినది.


*మరింత సమాచారం కొరకు సంప్రదించాల్సిన చిరునామా :*

**డా॥ జి. రఘునాథ రెడ్డి,** ప్రధాన శాస్త్రవేత్త (ఆర్థికశాస్త్రం)

వ్యవసాయ మార్కెట్ ఇంటెలిజెన్స్ కేంద్రం, లాం, గుంటూరు.

సెల్ నెం. : **98483 21232, 70754 63799, 1800 419 8800**

ఈ మెయిల్ : amic2018angrau@gmail.com వెబ్‌సైట్ : www.angrau.ac.in

RNI NO : APTEL/2012/46939
**JUNE 2022**
Postal Regd. No. GTR/82/2022-24
Date of Publication : 07-06-2022
Date of Posting 09-06-2022




ANGRAU

# ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

**లాం, గుంటూరు - 522 034**

ముద్రణ & ప్రచురణ కర్త : ప్రధాన వ్యవసాయ సమాచార అధికారి, ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము, గుంటూరు.
ముద్రణాలయం : ప్రజాశక్తి ప్రింటర్స్ & పబ్లిషర్స్ ప్రై.లి., కృష్ణనగర్, తాడేపల్లి, గుంటూరు జిల్లా.